# జనని

GANGOTHRI RAMAGIRI



# JANANI

గంగొత్రి రామగిరి

Horror Story
with Illustrations

# JANANI

Gangothri Ramagiri
Alumna
TGSWRDC, Nizamabad.

SCHOOL OF
EMERGING WRITERS

We sincerely thank

Dr. ALAGU VARSHINI

Secretary, TGSWREIS

| | | |
|---|---|---|
| Book Title | : | Janani |
| Author | : | Gangothri Ramagiri |
| Chief Editor | : | Dr. K. Sandhya Deepthi |
| ISBN | : | 9789348512222 |
| First Edition | : | 2024 |


Copyright© **Gangothri Ramagiri**

The authors are responsible for the contents of their papers compiled in the publication. The publishers or the printers or the editors are not responsible to any consequences of copyright infringement for the works presented in this volume. In spite of best efforts, there could be some errors in this publication and the reaches are requested to communicate any errors to the editors to avoid any such errors in future.

**Paramount Publishing House**

Plot No. A-531, H.No. 4-32-521, Phase-1, Allwyn Colony, Kukatpally, Hyderbad.
Ph. 7799000082
Sales Offices:
Hyderabad
Plot No. A-531, H.No. 4-32-521, Phase-1, Allwyn Colony, Kukatpally, Hyderbad.
Ph. 7799000082
New Delhi
C/14, SDIDC Work Centre Jhilmil Colony, New Delhi-100095,
paramountpublishers@gmail.com I alluriasr2005@yahoo.com
Published by Krishna Prasad Alluri for Paramount Publishing House and printed by him at Sai Thirumala Printers.

SCHOOL OF
EMERGING WRITERS
TGSWREIS

# ఈ-తరం యువ రచయిత్రికి అభినందనలు!

గత సంవత్సరం హైదరాబాద్ బుక్ ఫేర్ ప్రధానవేదిక మీద ఈ-తరం యువ రచనలకు సంబంధించిన ఓ అద్భుతం జరిగింది. తెలంగాణ ప్రాంతంలోని గురుకుల పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు రాసిన పదిహేను పుస్తకాలు ఒకేసారి ఆ వేదికమీద ఆవిష్కరించారు. తెలంగాణ ప్రాంతంలోని గురుకుల విద్యార్థులలో ఉన్న సృజనాత్మక శక్తులను వెలికితీసి, వాటిని తీర్చిదిద్ది, వెలుగులోకి తేవాలనే ఆలోచనతో "100 వయం" అనే ప్రాజెక్టును రూపొందించి, "ఎమర్జింగ్ రైటర్స్" అనే ప్రత్యేకమైన వ్యవస్థ ద్వారా ఇలా ఈ తరం పిల్లల సాహిత్యాన్ని మంచి నాణ్యమైన ముద్రణతో తెస్తున్నారు. "తెలంగాణ సోషల్ వెల్‌ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్" చేస్తున్న సాహిత్య నిర్మాణాత్మక కార్యక్రమం ఇది.

మంత్రులూ, విద్యాధికారులూ, సాహిత్య అకాడమీ బాధ్యులూ ఉన్న ఆనాటి ఆ ఆవిష్కరణ వేదిక మీద నేనూ ఉన్నాను. ఆ పుస్తకాల్లో ఓ విద్యార్థిని కవితల పుస్తకాన్ని నేను సభికులకు పరిచయం చేశాను. బహుశా యువతరం రాసిన ఇన్ని సాహిత్య గ్రంథాలు ఇలా ఆవిష్కరించడం నాకు తెలిసి గతంలో ఎప్పుడూ జరగలేదు. వీటిలో నిజామాబాద్ జిల్లా పిల్లల రచనలు ఉండడం చూసి, నేను కూడా ఈ మంచి పనిలో ఏదైనా పుస్తకానికి ముందుమాటో, అభినందనలో రాసివుంటే బాగుండేది కదా అనుకున్నాను. అప్పుడు కాకపోయినా ఇప్పుడు వీళ్ళు తెస్తున్న ఇరవై పుస్తకాలలో రెండు పుస్తకాలకు అభినందనలు రాసే అవకాశం ఇలా నాకు కలిగినందుకు ఆ జిల్లావాడిగా, విద్యారంగానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయునిగా నేను చాలా సంతోషిస్తున్నాను.

సరే, ముందుగా యువరచయిత్రి చిరంజీవి గంగోత్రి రామగిరి రాసిన ఈ హారర్ నవల గురించి కొంచెం చెప్పాలి. ఈ రచయిత్రి రాస్తున్న రెండవ హారర్ నవల ఇది. మొదటిది పోయిన సంవత్సరం వచ్చిన

"నాలుగవ గదిలో నాట్య మయూరి" అనేది. మొదటి నవలకన్నా ఎంతో పరిణతిని ఈ "జనని" నవలలో ఈ యువ రచయిత్రి కనబరిచింది.

హారర్ అనేది మానవ సహజాతాల్లో ఒకటి. ఆపదలూ, ప్రమాదాలూ వంటివి సంభవించే పరిస్థితులు కనిపించినప్పుడు, వాటినుంచి రక్షించుకోవడానికి శరీరాలను సంసిద్ధం చేయడానికి మానవ శరీరం ఏర్పరచుకున్న రక్షణ ఏర్పాట్లలో ఇది కీలక మైనది. మానవులను ముందుకు నడిపించి, అనేక వీరోచిత సాహసాలు చేయించిన సహజాతాల్లో భయం కూడా అతి ముఖ్యమైనది. భయమే అనేక జాగ్రత్తలూ, ఆలోచనలూ, పరిష్కార విధానాలూ, సాధనాలూ మనుషులు కనుగొనడానికీ తోవచూపించిందని మానసిక శాస్త్రవేత్తలూ, ఆంత్రోపాలజిస్టులూ అంటారు. భయం "నిర్భయంగా ఉండడం అవసరం" అని నేర్పుతుంది. భయం ధైర్యంగా ఉండడం ఎలాగో అలవాటు చేస్తుంది. మానవ పురోగమనంలో భయం కూడా ఓ గొప్ప చోదక శక్తిగా పనిచేసింది. ప్రతిదానికీ భయపడి పారిపోయేవాళ్ళూ, అక్కడే దాక్కుని ఆగిపోయేవాళ్ళూ పిరికి వాళ్ళవుతారు. భయాలను ఎదిరించి, అందుకు కారణాలను అర్థంచేసుకుని, ముందుకు నడిచేవాళ్ళు వివేకవంతులూ, ప్రయోజకులూ అవుతారు. అందుకే "భయం ఒక కుక్కలాంటిది, అది మనం భయపడినంతసేపూ భయపెడుతూ, తరుముతూనే ఉంటుంది. మనం నిలబడి దాన్నే బెదిరిస్తే, అది దూరంగా పారిపోతుంది," అంటారు. రకరకాల మేకప్పులతో భయపెడుతూ, జనాలకు భయాన్నీ, వినోదాన్ని పంచిపెట్టే పండుగ ఒకటి హంగేరీలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరిలో జరుగుతుంది.

ఈ నాటి జీవితంలో అడుగడుగునా భయాన్ని కలిగించే పరిస్థితులే ఉన్నాయి. చదువు భయం, ఉద్యోగ భయం, ఆర్థిక పరిస్థితుల భయం, ఆరోగ్య భయం, ఆక్సిడెంట్ల భయం, ప్రమాదాల భయం వంటి వాటినుంచి మొదలుకొని, ఎప్పుడేం జరుగుతుందో తెలియని అనేక భయాలు... వీటికి తోడు మూఢ నమ్మకాల వల్ల కలిగే రకరకాల భయాలు. ఇలాంటి అనేక

భయాల మధ్య, వర్తమాన కాలంలో మనం ప్రయాణం చేస్తున్నాం. మనచుట్టూ ఆవరించుకొని ఉన్న ఈ భయాలన్నిటినీ ఎదిరించి, ధైర్యంగా నిలబడేలా మన మెదడుకూ, మనసుకూ, ఆచరణకూ గట్టి తర్ఫీదునివ్వాలి. అందుకు ఉన్న మార్గాల్లో హారర్ సాహిత్యం చదివించడం కూడా ఒకటి. హారర్ సినీమాల్లో ఉండే ఉత్కంఠ, ఆ తరువాత అది కలిగించే "రిలాక్స్ ఎలాంటిదో మనకు తెలుసు. వ్యాపార రంగం ఈ భయాన్ని రిలాక్స్‌ను డబ్బు చేసుకునే కార్యక్రమంలో ఉంది. అందుకే ఎంతో శాస్త్రీయంగా ముందున్నాయని భావించే పాశ్చాత్య దేశాలు కూడా హారర్ సినీమాలనూ, సాహిత్యాన్నీ కుప్పతెప్పలుగా తెస్తున్నాయి. వాటిని ప్రపంచ వ్యాప్తంగా జనం భయపడుతునే ఇష్టంగా తెగబడి చూస్తున్నారు. వాటిలో మూఢనమ్మకాలను గానీ, అశాస్త్రీయతలను గానీ ఏమాత్రం పట్టించుకోవడంలేదు.

మన పాత సినీమాల్లో, గత కాలపు పాపులర్ సాహిత్యంలో దయ్యాలూ, ఆత్మలూ వంటి విషయాలతో వచ్చినవి కొన్ని ఉండేవి. వాటిలో ముగింపులో అంతవరకు జరిగిన వాటికి కారణం దయ్యాలూ, భూతాలూ, ఆత్మల వంటివి కాదని, అవి కొంతమంది విలన్లు ఆడిన నాటకాలుగా తేల్చి చెప్పేసి శుభం కార్డు వేసేవారు. కానీ, శాస్త్రీయ జ్ఞానం పెరుగుతున్న కొద్దీ పాశ్చాత్య సాహిత్యంలోనూ, మన సాహిత్యంలోనూ, సినీమాల్లోనూ చాలా వాటిలో దయ్యాలూ, ఆత్మలూ అన్నీ ఉంటాయన్నట్టుగానే చూపిస్తున్నారు. లాభాలు తప్ప మరొకటి పట్టించుకోవడం లేదు.

గంగోత్రి రామగిరి రాసిన ఈ హారర్ నవలలో కూడా అడుగడుగునా, భయపెట్టే సంఘటనలూ, విషయాలూ ఉంటాయి. కానీ వాటికి వేరే శాస్త్రీయ కారణాలు ఉంటాయి. ఆ పాత్రలు పెరిగిన పరిస్థితులూ, వాళ్ళ కౌటుంబిక, సామాజిక పరిస్థితులూ, వాటివల్ల ఆ పాత్రల్లో కలిగిన మానసిక మార్పులూ... ఇలాంటివే ఈ నవలలో ఉండే పాత్రలనూ, చదివే మననూ భయపెట్టే కారణాలు. ఈ నవలకు ఓ మంచి శాస్త్రీయమైన ముగింపు ఇచ్చి, మూఢనమ్మకాలకు పాఠకుల్ని దూరంగా ఉంచుతుంది ఈ యువ రచయిత్రి.

"గతంలో జరిగిన అవమానాలు, బాధాకరమైన విషయాలే భవిష్యత్తులో రాక్షసులుగా మారటానికి కారణాలు అవుతాయి. అందుకొరకు కులాన్నిబట్టి, ధనాన్ని బట్టి, మనుషులతో ప్రవర్తించకూడదు. అందరినీ మనుషుల్లా చూసి, మనిషికి మనిషే సహాయం చేసుకోవాలి," అని ఈ నవల చెప్తుంది. ఆకలి, అమానవీయతలు మనుషుల్ని ఎంత దుర్మార్గంగా, అమానుషంగా, నరమాంస భక్షకులుగా మారుస్తాయో ఈ నవలలో బలంగా, చూపించే ప్రయత్నం చేసింది గంగోత్రి రామగిరి.

ఈ "ఎమర్జింగ్ రైటర్స్" గా రాస్తున్న వాళ్ళు పల్లెటూళ్ళ నుంచి వచ్చిన పిల్లలు. వాళ్ళు కానీ, వాళ్ళ పెద్దవాళ్ళుకానీ ఎవరూ సాహిత్యంతో సంబంధం ఉన్నవాళ్ళు కారు. ఈనాటి విద్యాలయాల్లో కూడా సాహిత్యానికి ఏమంత ప్రాముఖ్యత ఉండే పరిస్థితులు లేవు. ఇలాంటి పరిస్థితులలో తాము విన్న చూసిన, చదివిన, ఆలోచించిన, తెలిసిన, తాము ఊహించిన వాటికి తమదైన భాషలో, తమదైన పద్ధతిలో వివిధ సాహిత్య ప్రక్రియల్లో రూపం ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు ఈ పిల్లలు. ఇలా చేయడం ఓ అద్భుతమైన అమూల్యమైన విషయం. అందుకు కృషి చేస్తున్న సహకరిస్తున్న వారందరికీ ఈ తెలుగు భాష, తెలుగుజాతి ఎంతో రుణపడివుంటుంది.

ఈ నవలలో ఆదిలాబాద్, అనంతపురం, విశాఖపట్నం ప్రాంతాలకు చెందిన పాత్రలు ఉండడం వల్ల దీన్ని తెలుగు వాళ్ళందరూ తమదిగా భావిస్తారు. ఈ నవలలో తెలుగు పల్లెలు, అక్కడి ప్రజలు, వాళ్ళ పరిస్థితులు, వాళ్ళ మానవీయ సంబంధాలు, మరుగున పడిపోయిన వాళ్ళ భాషా పదాలూ, వ్యక్తీకరణలూ వంటివి కూడా కొన్ని ఉన్నాయి. తల్లిదండ్రులకూ, కుటుంబాలకూ దూరమైపోయి, అనాధాశ్రమాల్లో పెరిగిన పాత్రలు ముఖ్య పాత్రలుగా ఉండి ఈ నవలను నడిపిస్తాయి.

ఈ యువరచయిత్రి పల్లెల నుంచి వచ్చిన రచయిత్రి. కనుక ఈ నవలలో కూడా జానపద కథల కథనరీతి కనబడుతుంది. కొన్ని సార్లు కథ చకచకా పరిగెత్తుతూ మనను తనతో లాక్కొని పోతుంది. మనం వేగంగా ఆ కథవెంట పరిగెత్తుతాం. మరికొన్ని చోట్ల సంఘటనలను దృశ్యమానం చేసే

శైలి కనబడుతుంది. మనం చదివినట్టుగా కాకుండా దాన్ని చూస్తున్నట్టుగా, మనం అక్కడే ఉన్నట్టుగా ఫీలవుతాం. ఏవిధమైన సాహిత్య కార్యశాలలూ, కథా కార్యశాలలూ లేకుండానే ఇంత బాగా రాస్తున్నారు ఈ గంగోత్రి రామగిరి లాంటి ఈ నాటి యువ రచయితలు. తమకు మరింత సాహిత్య రచనపట్ల అవగాహన కలిగించే కార్యశాలల వంటివి అందుబాటులోకి వస్తే, ఈ యువ రచయిత్రులూ, రచయితలూ మరింత అద్భుతంగా, మన దేశ సాహిత్యంలోనే కాదు ప్రపంచ సాహిత్యంలో కూడా నవతారల్లా, ధృవతారల్లా నిలిచిపోయే రచనలు చేస్తారు.

తెలుగు సాహిత్యానికీ, తెలుగు భాషకూ, తెలుగు జాతికీ ఇలాంటి యువ రచయితలను అందిస్తున్న వాళ్ళందరికీ విశ్రాంత తెలుగు ఉపాధ్యాయునిగా, బాల సాహిత్యాభిమానిగా, ముఖ్యంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వాడిగా నేనునా హృదయ పూర్వక కృతజ్ఞతాభినందనలు తెలియజేస్తున్నాను. ఇంత మంచి కార్యక్రమాన్ని నడిపిస్తున్న "తెలంగాణ స్టేట్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్" వారికీ, "ఎమర్జింగ్ రైటర్స్" వ్యవస్థకూ, వారిని ప్రోత్సహిస్తున్న వారందరికీ, ప్రత్యేకంగా ముఖ్యసంపాదకులు డా. సంధ్యా దీప్తి గారికీ నా హృదయపూర్వక అభినందనలు! కృతజ్ఞతలు!!!

ఈ-తరం యువరచయిత్రి గంగోత్రి రామగిరికి ఆశీరభినందనలు!

డా. వి.ఆర్. శర్మ,
విశ్రాంత ప్రధానోపాధ్యాయులు,
బాల సాహితీ వేత్త.

# సమాజహిత రచనాకాంక్షను కొనసాగించాలి

ఆత్మవిశ్వాసం, నమ్మకం, పట్టుదల విద్యావంతుల్ని ఏదైనా వ్యాసంగానికి పురికొల్పుతాయి. అది రచనా వ్యాసంగం అయితే పదిమందికి పనికొచ్చేది అయితే ఇక చెప్పేదేముంది పువ్వుకు తావి అబ్బినట్లే. తెలంగాణ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో కుసుమించిన విద్యా కుసుమం, స్నాతకోత్తరస్థాయిలో అచంచలమైన ఆత్మవిశ్వాసం, పట్టుదలతో రచన వ్యాసంగం వైపు మళ్ళిన విద్యార్థిని కుమారి గంగోత్రి అభినందనీయురాలు. మదిలో కదిలిన భావాలను, ప్రత్యక్షంగా చూసిన మరియు రపోక్షంగా విన్న సామాజిక సంఘటనలను, జ్ఞాపకాలను కథన రూపంలో కేర్చిన ప్రత్నం ప్రశంసనీయం. ఇతివృత్తం కథనం శిల్పం ఎలా ఉన్నా " ఎద్దుల గిట్టెల వెంబడే బండి చక్రాలు వస్తా" యనే బౌద్ధ ధర్మాన్ని అనుసరించి మనిషిని జ్ఞాపకాలు అనుభవాలు వెంటాడుతుంటాయని, వర్తమాన జీవితంలోని అవమానాలు బాధలు అణచివేత ఒక్కొక్కసారి వెలుగు బాటను వెతుక్కునే సానుకూల దృక్పథం వైపు పయనించకుండా ప్రతికూల దృక్పథాన్ని ఏర్పరచుకొని రాక్షసత్వంతో ప్రవర్తించే భవిష్యత్తు వైపు అడుగులేసేలా చూస్తాయని చెప్పిన కథనం బాగుంది. సామాజిక బాధ్యత కలిగిన ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరికి సమాజ హితమైన జ్ఞాపకాలను అనుభవాలను కలిగి ఉండేలా మానవీయ ప్రవర్తనను అలవర్చుకోవాలన్న రచయిత్రి ఆకాంక్ష నెరవేరాలని రాబోయే కాలంలో మరింత వెళుకువతో, మేల్కోలుపుతో రచన వ్యాసంగాన్ని కొనసాగించాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదిస్తూ....

ఆచార్య మాదారపు యాదగిరి
రిజిస్ట్రార్, తెలంగాణ విశ్వవిద్యాలయం.

## *Author's Note*

A great knowledge and intrest in horror stories pulled my heart to give birth to thoughts which usually flash in my mind on experiencing certain situations. I tried to merge all my experiences into a story. My first book Natyamayuri engages readers with a blend of classical dance and horror. I tried my best to give a meaningful tune to muvvalu of my dancing thoughts. Jhanani is a horror and crime fiction which guarantee to get your heart racing. The best horror stories force the reader to turn the pages with growing dread and prickling anxiety. Ideas are around us constantly.In my childhood, I used to narrate some horror stories to my friends. This prolonged interest resulted in writing my books. I promise you that the consequences of this book will evolve more and more for the proliferation of writers and readers in area of horror fiction. My humble gratitude goes to our institution, TGSWRDC,(W) Nizamabad, our Principal, Dr.K. Lavanya and Dr. K. Sandhya Deepthi who encouraged our innovative ideas and helped us to develop our skills. My heartfelt thanks to A. Samyuktha, BA final year, TSWRDC(W) Nizamabad for presenting colorful artwork to my story book. Finally I want to dedicate this achievement to my mother who sacrificed her whole life standing by my side and support me in every aspect.

**- Gangothri Ramagiri**

CHIEF EDITOR:
Dr. K. Sandhya Deepthi

ILLUSTRATIONS BY:
A. Samyuktha
Alumna

# *Letter to the Readers*

To exist, is to create. We wish our young souls to become creators of stories —stories that talk that sing, that move; stories that show and wish to be seen. School of Emerging Writers is enthralled by the essential vision, which is to democratise creativity: to let the minds of our up-and-coming generation of story-tellers delve into every possible dimension of thought, to let their imagination unfold the 'very own' narratives and to let their expression be channeled around ways which leave a liberal room to manoeuvre in the process of self-discovery.

The Book-Writing Project is keen to reconnoiter the process of sharing common imagination and how such a united creative spirit eventually shapes assertiveness among students towards thought. Academics establish strict frontiers; sometimes, institutionalise the charisma of growing and learning within the classroom contexts. Nevertheless, no one is better than a mentor who can map through the mental geography of student community. As a diverse range of skills among students are ceasing to evolve due to a lack of diversity in opportunities— primarily in the arts — one needs to choose to be disquiet about limiting someone's potential by not creating opportunities. Because, as teachers and leaders, we need to create spaces; spaces that accommodate all variety of talents. For that reason, an initiative as this becomes instrumental in constructing one's own creative capabilities outside the traditional framework of academics; discovering and trusting their own selves as capable individuals. We therefore, dream of a liberal space where the boundaries of language, of genre and of subject are discerningly alleviated, helping students stand up to their own individual and collective anxieties.

The famous martial artist, cultural icon and often ideally referred to as "artist + philosopher", Bruce Lee states, "You must be shapeless, formless, like water. When you pour water in a cup, it becomes the cup. When you pour water in a bottle, it becomes the bottle. When you pour water in a teapot, it becomes the teapot. Water can drip and it can crash. Be water, my friend." 'To be water', as Bruce Lee unequivocally suggests, be the life-force of this endeavour; be immeasurably accommodative of everything and every infinitesimal idea sparkling far away in the imaginative minds of this young generation. Discover the brightest and the farthest stars.

Dr. K. Sandhya Deepthi
Coordinator,
School of Emerging Writers,
TGSWREIS.

| S.No. | Title | Page. No. |
|---|---|---|
| 1. | 1వ భాగం | 1-18 |
| 2. | 2వ భాగం | 19-40 |
| 3. | 3వ భాగం | 42-61 |
| 4. | 4వ భాగం | 62-70 |
| 5. | 5వ భాగం | 71-79 |

# 1వ భాగం

ఆదివారం ఉదయం తొమ్మిదిన్నర గంటలకు సరళ 'ఏవండి నేను రెడీ అయ్యాను, మీరే లేట్, మనం తీసుకువెళ్ళాల్సినవన్నీ ఇదిగో ఈ నల్ల సంచిలో పెట్టాను' మనం తొందరగా బయల్దేరితే మంచిది. పదకొండున్నర గంటల వరకల్లా మనం అక్కడ ఉండాలి. లేకపోతే శారదక్క కోప్పడుతుంది. అసలే ముహూర్తం దాటిపోయేలా ఉంది' అంటూ రమేశ్‌ని ఖంగారు పెడుతుంది. 'హ! ఎందుకు అంత ఖంగారు పడుతున్నావ్, ముహూర్తం దాటక ముందే నేను తీసుకుపోతా కదా'. పద! అంటూ ఇంటికి తాళంవేసి నల్లసంచి తీసుకొని కారులోపెట్టి వాళ్ళ ప్రయాణం మొదలుపెడతారు. చివరికి పదకొండున్నర గంటలకి పదినిమిషాల ముందే కళ్యాణమండపానికి చేరుకుంటారు. సరళ, రమేశ్‌లను చూసిన శారద వెంటనే వారి వద్దకు వచ్చి "చాలా ఆలస్యం అయిందేంటి ఇంకో పదినిమిషాలు అయితే ముహూర్తం దాటిపోయేది" అంటూ వారు తెచ్చిన నల్లసంచిని తీసుకొని పంతులుకి ఇవ్వగానే అందులో ఉన్న తాళిని తీసి పూజకుపెట్టి, కొబ్బరి బోండంపైన పెట్టి మంత్రాలు చదవడం మొదలుపెడతారు. పెళ్ళి ఎవరిదోకాదు, శారదక్క కూతురిపెళ్ళి. పెళ్ళి అయిపోయిన తరువాత తిరిగి దూరపు చుట్టంతో కలిసి అదే హైవే దారిలో పెళ్ళిలో జరిగిన సంఘటనలను తలచుకుంటూ సంతోషంగా వెళ్తుంటారు. టైమ్ సాయంత్రం ఐదున్నర గంటలు అవుతుంది.

మరోవైపునుండి ఒక పదేండ్ల పాప అడవినుండి ఎవరో తరుముతున్నట్టు హైవేపైకి పరుగెత్తుకొస్తుంది. ఒళ్ళంతా చమటలు కక్కుతూ, తలకి ఏదో బలమైన దెబ్బ తగిలినట్టు, తలనుండి రక్తం కారుతూ ఉంటుంది. చినిగిన బట్టలతో, సరళ మరియు రమేశ్‌ల కారుముందు పడిపోవడం గమనించిన వీరు కారుదిగి ఆ పాపదగ్గరికి పరుగెత్తి, పైకిలేపుతారు. ఏవండి కొన్ని మంచినీళ్ళు తీసుకురండి, అని రమేశ్‌కి చెప్పగానే రమేశ్ కారులోంచి మంచినీళ్ళ బాటిల్ తీసుకొచ్చి సరళ చేతికి అందిస్తాడు. సరళ నీళ్ళని చల్లుతూ అయ్యో ఏం అయిందమ్మ లే అంటూ లేపుతుంది. ఆపాప అమ్మ అమ్మ అంటూ కలవరిస్తూ ఖంగారుపడుతూ ఉంటుంది. వెంటనే సరళ 'ఏవండి ఈ పాప కండిషన్ ఏంబాలేదు, ముందు హాస్పిటల్‌కి తీసుకువెళ్ళి మన ఇంటికి తీసుకువెళ్దాం' అని అనగానే, సరే అని రమేశ్ సమాధానమిస్తాడు. సరళ, రమేశ్ ఆ పాపను కారులో హాస్పిటల్‌లో చూయించి వాళ్ళ ఇంటికి తీసుకెళతారు.

సరళ ఆ పాపకు కడుపునిండా అన్నం తినిపించేలోపు రమేష్ బయటనుండి పాపకోసం బట్టలు తెస్తాడు. అన్నం తినిపించిన తరువాత, పాపకి తలంటు స్నానం చేయించి రమేష్ తెచ్చిన బట్టలు వేస్తుంది సరళ. ఆ పాప ఏదో ఆలోచిస్తూ దీనంగా కూర్చుంటుంది.

"ఏం అయ్యింది తల్లీ నీకు, మీది ఏ ఊరు?
నీ పేరేంటి చెప్పు?



మీ అమ్మ నాన్న ఏం చేస్తారు?" అంటూ ఆ పాపకు ప్రశ్నలు వేస్తూ ఉంటాడు రమేష్.

కానీ ఎలాంటి సమాధానం ఉండదు....

సరళ వచ్చి ఆ పాప పక్కన కూర్చొని "మీ అమ్మలాంటి దాన్ని కదా తల్లి, ఏం అయ్యిందో చెప్పు, ఎందుకు అడవినుండి పరుగెత్తుకుంటూ వచ్చావు" అంటూ అడగగానే, పాప నోరు తెరిచి "నాపేరు జనని.." అంటూ తనకి జరిగిన విషయం మొత్తం సరళ రమేష్‌లతో చెప్పుకుంటూ భయంతో కన్నీరు పెట్టుకుంటుంది.

అది విన్న వీరు చాలా బాధపడతారు. ఇక చేసేది ఏమి లేక, ఆపాపను అనాథ ఆశ్రమంలో చేరుస్తాం అని నిర్ణయించుకుంటారు. అందుకు జనని కూడా అంగీకరించింది. ఈ రాత్రికి ఇక్కడే పడుకో, రేపు మేము నిన్ను జాయిన్ చేసి వస్తాం అంటూ సరళ తనకి మరెన్నో మాటలుచెప్పి జననిని నిద్రపుచ్చింది. సరళ, జనని పడుకోగానే ఈ దంపతులు ఇద్దరు భోజనం చేసి పడుకుంటారు. సూర్యుడు నమ్మకం నిలబెట్టుకోవటానికి ఎప్పటిలాగే ఉదయం చక్కటి వెలుగులో ఉదయించాడు. జననికి ఈరోజు నుండి కొత్త జీవితం మొదలు అవుతున్నట్టుగా అనిపించింది. సరళ రమేష్‌లు జననిని తీసుకొని దగ్గరిలో ఉన్న అనంతపురంలోఆశ్రమానికి తీసుకెళ్ళి అక్కడ ఉన్న వాచ్‌మెన్ దగ్గరికి వెళ్ళి "ఈ పాపని జాయిన్ చెయ్యాలి" అని అంటారు. హో! తల్లిలేని పిల్లా..? 'లోనికి తీసుకుపో, శకుంతల మేడమ్ ఉంటారు, వెళ్ళి ఆమెని కలవండి'


ANADHA ASHRAMAM

అంటూ వెటకారంగా మాట్లాడుతాడు ఆ వాచ్‌మెన్. రమేష్‌కి కోపం వస్తుంది. కానీ, వాడికి ఎదురుమాట్లాడే టైమ్ కాదని ఆగిపోతాడు. ముగ్గురు ఆశ్రమంలోనికి వెళ్ళి శకుంతల ఉండే ఆఫీస్ రూమ్‌కి వెళ్ళి జరిగిన సంఘటన మొత్తం వివరిస్తారు.

అప్పుడు శకుంతల 'మరేం ఖంగారు పడకండి నేను ఈ పాపకు ఏ లోటు రాకుండా జాగ్రత్తగా చూసుకుంటాను, ఈ విషయాన్ని నాకు వదిలెయ్యండి. మీరు పాపని చూడ్డానికి అప్పుడప్పుడు రావచ్చు' అంటూ చిరునవ్వుతో స్పందిస్తుంది... భరోసా ఇస్తుంది.

సరళ రమేష్‌లు చేతులు జోడించి ధన్యవాదాలు తెలుపుతూ అలాగేనండి మేం తప్పకుండా పాపని చూడటానికి అప్పుడప్పుడు వచ్చి వెళ్తాం. శకుంతల ఇచ్చిన డాక్యుమెంట్లపైన సంతకాలు చేసి 'సరేనండి ఇక మేం ఉంటాం' అంటూ బయటికి వచ్చి పాపతో మాట్లాడుతారు. 'నీకు ఇక్కడ ఎలాంటి ఇబ్బంది ఉండదు, నువ్వు మంచిగా తిని, బాగా చదువుకో సరేనా' అని అంటుంది సరళ!. 'మీరు మళ్ళీ ఎప్పుడొస్తారు?, మమ్మల్ని చూడాలనిపించిన వెంటనే ఈనెంబరుకి కాల్ చేయమ్మ' అంటూ ఒక కార్డు ఇచ్చి అక్కడినుండి వెళ్ళిపోతారు. అప్పుడు రమేష్ వాళ్ళు ఇంటికి వెళ్ళాక సరళకి ఏపనిచేసినా గానీ జననీయే గుర్తుకు వస్తూ ఉంటుంది. ఎప్పుడూ తనగురించే ఆలోచిస్తుంది. అది గమనించిన రమేష్ సరళని పిలిచి తన పక్కన కూర్చోబెట్టుకొని 'ఏమైంది ఇంత దీనంగా ఉన్నావ్' అంటూ అడుగుతాడు.

అప్పుడు సరళ 'అదికాదండి ఏ పనిచేసినా గానీ, జననీయే గుర్తుకు వస్తుంది' అంటూ రమేష్‌కి చెప్తుంది. మన దగ్గరే ఉంచుకొని ఇక్కడే చదివిపిస్తే బాగుండు అని అంటుంది. అప్పుడు రమేష్ 'అదేం కాదులే సరళ.. జననీ అక్కడే ఉండి చదువుకుంటే బాగుంటుంది, తనకు అన్ని అలవాటైపోతాయి. కష్ట సుఖాలకు కూడా అలవాటైపోతుంది, తనకు సమాజంలో ఎలా ఉండాలని అర్థమవుతుంది, కావాలంటే నీకు జనని గుర్తుకు వచ్చినప్పుడల్లా మనం అప్పుడప్పుడు ఆశ్రమానికి వెళ్ళి చూసివద్దాంలే' అంటూ రమేష్ సరళకి నచ్చచెప్పాడు. అప్పుడు సరళ 'సరేనండి తనకి కూడా అందరూ అలవాటైపోతారు. ఎలా ఉండాలి, అనేది తెలుస్తుంది. తను మంచి చదువులు చదివి పైకి ఎదుగుతుంది, కదా! అది చాలండి' అని సరళ అంటుంది.

ఆశ్రమంలో జనని ఎప్పుడూ తనకి జరిగిన సంఘటనని దీర్ఘంగా ఆలోచిస్తూ కూర్చుంటుంది. ఏ చిన్న శబ్దానికి అయినా ఊరికే భయపడుతూ తన స్నేహితులు ఎవరు వచ్చి మాట్లాడించినా గాని వారితో మాట్లాడేది కాదు. భయపడుతూ వెళ్ళేది. ఒంటరిగా ఉంటూ ఎప్పుడు అన్ని ఆలోచిస్తూ ఉండేది. ఇలా రెండు రోజులు గడిచాయి.

మరుసటిరోజు ఉదయం రాఘవ అనే ఒక పదేళ్ళ అబ్బాయిని అతని బాబాయి తుకారాం ఆశ్రమంలో చేర్పించడానికి వస్తారు. అక్కడ మొదటిగేటు దగ్గర వాచ్‌మెన్‌ని అడిగి శకుంతల మేడం దగ్గరకు ఇద్దరు కలిసి వెళ్ళారు.



అప్పుడు శకుంతల మేడంకి రాఘవ గురించి చెప్పి అక్కడే ఆశ్రమంలో చదువుతాడని చెప్పి తుకారాం వెళ్ళిపోతాడు. రాఘవని ఆశ్రమంలో చేరినందుకు, తుకారాం కూడా చాలా బాధపడతాడు. రాఘవకి ధైర్యం చెబుతూ మంచిగా చదువుకొమ్మని చెప్పి అక్కడ నుండి వెళ్ళిపోతాడు. రాఘవ ఒంటరిగా కూర్చొని ఆరోజంతా వారి అమ్మానాన్నల ప్రమాదం గురించి ఆలోచిస్తూ, తన చెల్లి గురించి ఆలోచిస్తూ గడిపేస్తాడు. మరుసటిరోజు ఆశ్రమంలో ఉన్న ఒక చెట్టుకిందికి వెళ్ళి రాఘవ కూర్చుంటాడు. అతని చెల్లి జ్ఞాపకాలు అమ్మా నాన్నల జ్ఞాపకాలు వెంబడిస్తూ ఉంటాయి. రాఘవ కూర్చున్న బెంచ్‌పైనే తన పక్కకి కొద్దిదూరంలో జనని కూర్చుంటుంది. తను కూడా దీర్ఘంగా ఆలోచిస్తూండడం గమనించిన రాఘవ, జనని పక్కకి జరిగి కూర్చుని హాలో! నీపేరేంటి అని పిలిచాడు. ఎవరితో కూడా మాట్లాడని జనని అప్పుడు రాఘవ పిలిచేసరికి తనకి ఎందుకో రాఘవతో మాట్లాడాలి అనిఅనిపించి సమాధానమిచ్చింది.

వీరిద్దరి మధ్య సంభాషణ :

జనని : నేను జనని, మరి నీపేరేంటి?

రాఘవ : నా పేరు రాఘవ, మాది విశాఖపట్నం.

జనని : నువ్వు ఎందుకు ఈ ఆశ్రమానికి వచ్చావ్, నీకు అమ్మా నాన్న లేరా...

రాఘవ : మా అమ్మ నాన్న చనిపోయారు. అందుకే మా బాబాయి గారు నన్నిక్కడికి తీసుకొచ్చారు.

జనని : హో! అలాగా నాకు నువ్వు ఒక సహాయం చేస్తావా?

రాఘవ : హా! ఏంటో చెప్పు.

జనని : నాకు ఇక్కడ ఎవరు తెలిదూ.. ఎవరితో మాట్లాడాలని అనిపించట్లేదు. ఎవరిని చూసినా భయమేస్తుంది. నువ్వు నాతో స్నేహం చేస్తావా. జనని మాటలు విన్న రాఘవకి చాలా ఆనందం కలిగింది. ఒక మంచి తోడు దొరికిందని భావించి వెంటనే సరే అని చిరునవ్వుతో స్పందిస్తాడు. అప్పటినుండి వారిద్దరు చాలా హ్యాప్పీగా ఆడుకుంటారు. ఇదంతా చూస్తున్న సరళ, రమేష్‌కి ఫోన్‌చేసి చెప్తుంది. వారు చాలా సంతోషిస్తారు. అలా.. కొన్ని రోజులు గడిచాయి. చూస్తుండగానే పెద్దగైపోతారు.

ఆశ్రమంలో ఉండే వాచ్‌మెన్‌కి మద్యపానం అలవాటుండేది. ఒకరోజు రాత్రి పది గంటల సమయంలో జననికి వాచ్‌మెన్ ఎదురుపడతాడు. అతని దగ్గరినుండి మందుకొట్టిన దుర్వాసన వస్తుంది. జనని అని నవ్వుతూ వింతగా చూస్తాడు. అది గమనించిన జనని కాస్త భయపడి పక్కకి జరుగు అని అడుగుతూ, జనని పక్కకి జరిగి వెళ్ళిపోవటానికి ప్రయత్నిస్తుంది. కానీ వాచ్‌మెన్ జననిని వెళ్ళనివ్వకుండా అడ్డుకుంటూ ఆమెను పట్టుకుందామని ప్రయత్నిస్తాడు. అంతలోపే వాచ్‌మెన్ వెనకనుండి వచ్చిన రాఘవ పెద్ద కట్టెతో తన తల పగలగొడతాడు. వాచ్‌మెన్ తలని పట్టుకొని కిందపడిపోతాడు. వెంటనే జనని ధైర్యంగా రాఘవ పక్కకెళ్ళి నిల్చుంటుంది. అప్పుడు రాఘవ వాచ్‌మెన్‌కి రేయ్.. తను నా ప్రాణం, తనపైన ఈగవాలినా సహించను,



అలాంటిది ఎవరైనా చెయ్యివేస్తే అస్సలు అని ఊరుకోను. జనని చేయి పట్టుకొని అక్కడినుండి తీసుకెళ్ళిపోతాడు. జనని మాత్రం రాఘవనే చూస్తూ... అడుగులు వేస్తుంది.

మరుసటిరోజు రాఘవ, జనని కలిసి ఒక మొక్క నాటుతారు. అప్పుడు జనని ఇలా అంటుంది. "నేనంటే నీకు ఇష్టమా?" "అదేంటి జనని అలా అడుగుతున్నావ్; నీకు తెలీదా! నువ్వంటే నాకు ప్రాణం" అని సమాధానమిస్తాడు రాఘవ. అప్పుడు జనని 'మరైతే పెళ్ళి చేసుకుందామా?' అని అడుగుతుంది.

హ! సరే రా మరి ఎక్కడ చేసుకుందాం?

అని అంటాడు రాఘవ.

జనని : ఏహే... ఇప్పుడు కాదురా, పెద్దయ్యాక చేసుకుందామా అని అంటున్న.

రాఘవ : ఇంత పెద్దయ్యాంగా సరిపోదా? అని అంటాడు.

జనని : సరిపోదురా ఇంకా మనం బాగా చదువుకొని జాబ్స్ తెచ్చుకొని పెళ్ళిచేసుకోవాలి. అప్పుడే మనం హ్యాపీగా ఉంటాం.

రాఘవ : హ.. నువ్వేమ్ జాబ్ చేస్తావ్ మరి.

జనని : ఐ.ఏ.ఎస్.

రాఘవ : అవునా అయితే నేను ఐ.పి.ఎస్.

జనని : అయితే మనిద్దరం చాలా కష్టపడాలి, అని అంటూ చాలా సేపటి వరకు మాట్లాడుకుంటూ ఉంటారు.

మరుసటిరోజు నుండి జనని, రాఘవ కష్టపడి చదువుకుంటారు. వాళ్ళ క్లాస్‌లో వాళ్ళిద్దరే ముందంజలో ఉంటారు.



కొంత మంది విద్యార్థులకి అది అస్సలు నచ్చదు. ఎప్పుడు వీళ్ళిద్దర్ని విడదీద్దామా? అని అనుకుంటూ ఉంటారు. కానీ వీళ్ళు ఎవరిని పట్టించుకోరు. ఆర్మీ కాలేజ్‌లో సీట్ సంపాదించి, బాగా కష్టపడి చదివి ఉద్యోగాలు సంపాదిస్తారు. నిజామాబాద్ డిస్ట్రిక్‌లో జనని ఐ.ఏ.ఎస్. పోస్టులో జాయిన్ అవుతుంది. ఆదిలాబాద్‌లో రాఘవ ఐ.పి.ఎస్. పోస్ట్ జాయిన్ అవుతాడు. జాబ్స్‌లో జాయిన్ అవ్వగానే పెళ్ళి చేసుకొని ఒక మంచి ఇల్లు కొనుక్కుంటారు. వాళ్ళు మానసికంగానే కాదు శారీరకంగా కూడా దగ్గరవుతారు. ఒకరోజు జనని బాత్‌రూమ్‌లో ప్రెగాన్యూస్ చూసి గట్టిగా సంతోషంతో అరుస్తుంది. రాఘవ అరుపు వినగానే వెంటనే బాత్‌రూమ్ డోర్ కొడ్తూ, జనని, జనని ఏమైంది, డోర్ తియ్యి అని భయపడుతూ అంటాడు.

వెంటనే జనని డోర్ ఓపెన్ చేస్తుంది. ఏం అయ్యింది, అని రాఘవ అడిగేలోపే జనని ప్రెగాన్యూస్ చూపిస్తుంది. వెంటనే రాఘవ జననిని గట్టిగా కౌగిలించుకొని, నుదుటిపైన ముద్దుపెట్టి థ్యాంక్‌యూ సోమచ్ డార్లింగ్ అని చెప్పి జననిని ఎత్తుకొని తిప్పుతాడు. వీరిద్దరు చాలా సంతోషంగా ఉంటారు. మరుసటిరోజే జననిని రాఘవ హాస్పిటల్‌కి తీసుకెళతాడు.

డాక్టర్ 'అమ్మాయి కాస్త వీక్‌గా ఉంది, బెడ్‌రెస్ట్ తీసుకోవాలి' అనిచెప్పి మాత్రలు రాసి ఇస్తాడు. అప్పటినుండి జననిని రాఘవ చాలా జాగ్రత్తగా చూసుకుంటాడు. జనని ఆఫీస్‌కి లీవ్‌పెట్టి ఇంట్లోనే ఉంటుంది.




HOSPITAL

రాఘవ రోజూ ప్రొద్దున్నే లేచి ఇంట్లో పనులన్ని చేసి, బ్రేక్‌ఫాస్ట్ రెడీచేసి, రాఘవ తిని, జననిని లేపి తనకు తినిపించి అప్పుడు ఆఫీస్‌కి వెళతాడు. ఇలా ఒకనెల గడిచింది. రాఘవకి ఆఫీస్‌లో ఉన్న ఒక కొలీగ్, అతని పేరు శర్మ, రాఘవతో చాలా క్లోస్‌గా ఉంటాడు.

ఒకరోజు రాఘవతో శర్మ ఇలా అంటాడు. 'రాఘవ.. జననిని హాస్పిటల్ తీసుకెళ్ళావా?' హా... అవునురా తీసుకెళ్ళాను. అని సమాధానమిస్తాడు రాఘవ. శర్మ; బేబి ఎలా ఉందట, రాఘవ; బేబీ చాలా హెల్దీగా ఉందిరా, కానీ జననినే చాలా వీక్‌గా ఉందని చెప్పారు డాక్టర్.

శర్మ : మరి ఇప్పుడెలా ఉంది? జననికి.

రాఘవ : హా.. నేను ఉన్నాగా బాగుంది. నేను చూస్కుంటాలే.

శర్మ : నువు ఇప్పుడు చూసుకుంటావు, ఓకే. రేపటినాడు ఏదన్నా అర్జెంట్ కేస్‌లాంటివి వచ్చినప్పుడు ఎలా రా? నువ్వేమో బిజీగా వర్క్‌లో ఉంటావు, తనని ఎవరు చూసుకుంటారు.

రాఘవ : హమ్... ఇప్పుడేమంటావ్ మరి.

శర్మ : వర్కర్‌ని పెట్టు. జననిని చూసుకుంటుంది.

రాఘవ : సరే మరి ఓ... మంచి వర్కర్‌ని చూసిపెట్టు అని సమాధానమిస్తాడు.

డ్యూటి తరువాత ఇంటికెళ్తాడు. రోజులాగే జననికి తినిపించి టాబ్లెట్స్ వేసి పడుకోబెడతాడు రాఘవ.



## 2వ భాగం

తరువాతరోజు ప్రొద్దున్నే రాఘవలేచే సరికి జనని అతని పక్కన కనిపించదు. జనని అని పిలుస్తాడు. ఎలాంటి సమాధానం ఉండదు. వాష్ రూమ్‌లో నీళ్ళ సౌండ్ విని వాష్‌రూమ్‌లో ఉన్నావా, అని అడిగి జనని అంటూ తలుపు కొడ్తాడు. నీళ్ళ శబ్దం ఆగిపోతుంది. వెంటనే డోర్ ఓపెన్ చేసి చూస్తాడు. అక్కడ ఎవరు ఉండరు. ఇంటి బయటనుండి జనని అరుపులు వినిపిస్తాయి. వెంటనే రాఘవ పరిగెత్తుకుంటూ వెళ్ళి చూసేసరికి జనని చాలా భయపడుతూ ఉంటుంది. ఏం అయ్యింది, ఎందుకలా అరిచావు అని అడిగేలోపు జనని ఎదురుగాఉన్న ఒక పదేళ్ళ బాబుని చూయిస్తుంది. ఆ బాబుకి ముఖంలో ఒక భాగమంతా కన్నుతో సహా కాలిపోయినట్టుగా ఉంటుంది. అది చూసిన రాఘవ కూడా భయపడి 'హే.. ఎవర్రా నువ్వు? ఎక్కడినుంచి వచ్చావు' అని అరుస్తాడు. ఇంటి గేట్ నుండి ఒక నలభై ఏళ్ళ అమ్మాయి చేతిలో ముల్లె పట్టుకొని వస్తుంది.

'నమస్కారం అయ్యా నా పేరు రాధమ్మ, ఇక్కడ పనిచెయ్యటానికి వచ్చాను, వీడు నా కొడుకే.. నాకంటే ముందు పరిగెత్తుకుంటుంది, అందుకు రాధమ్మ ఏమో నమ్మా ప్రొద్దున ఆడుకోవడానికి వెళ్ళినవాడు.. ముఖమంతా రక్తంతో రాత్రి ఏడుగంటలకు తిరిగొచ్చాడు. ఎంత అడిగినా ఏమి చెప్పలేదు... ఎక్కడ పడ్డాడో, ఏమిం తాకించుకున్నాడో...' అంటూ



బాధపడుతుంది. 'సరేలే గాని లోనికి రా' అని ఇంటిపనులన్నీ వివరిస్తాడు రాఘవ. రాధమ్మ ఇంటిపనులు మొదలుపెట్టింది. రాఘవ ఫ్రెషప్ అయ్యి డ్యూటికి రెడీ అయ్యి జననికి చెప్పి వెళతాడు. జనని స్నానం చెయ్యడానికి వాష్‌రూమ్‌లోనికి వెళ్ళి ట్యాప్ ఆన్ చేస్తే నీళ్ళురావు. 'రాధమ్మ నీళ్ళు రావడం లేదు, ఒక్కసారి వెళ్ళి బోర్ చెక్ చెయ్యి అని అంటు రాధమ్మని వెతుకుతుంది. బయట గార్డెన్‌లో పనిచేస్తున్న రాధమ్మని చూసిన జనని, ఓ... నువ్విక్కడున్నావా, పనిచేస్తున్నావా సర్లే నేను వెళ్ళి చూస్తా' అని మేడపైకి వెళుతుంది. నీళ్ళ ట్యాంక్‌ని కొట్టి చూసి పక్కనున్న నిచ్చెనని ట్యాంక్‌కి వేసి నిచ్చెన ఎక్కి ట్యాంక్‌పైన ఉన్న మూతని తీసి చూస్తుంది. అందులో ఒక పదేళ్ళ పాప కూర్చున్నట్టు చూస్తుంది. కాస్త భయంతో చెయ్యి నీళ్ళలో పెట్టడానికి ప్రయత్నిస్తుంది. నీళ్ళలో ఉన్న పాప తలపైకి లేపి చేతులు పైకి ఇస్తుంది. అది చూసిన జనని ఇంకొద్దిగా చెయ్యి ముందు పెడుతుంది. అదే సమయంలో అమ్మాయిగారు.. అంటూ రాధమ్మ పిలువటంతో వెనకకి తిరిగి చూస్తుంది. 'అమ్మాయి గారు టిఫిన్ చేద్దురు గాని రండి' అంటూ పిలుస్తుంది. ఆ.. సరే వస్తున్న అని జనని నీళ్ళల్లో చూసేసరికి పాప కనిపించదు. పాప ఎమయ్యింది, అని లోపలికి, వెనక్కి, చుట్టూర చూస్తుండగా ఒక్కసారిగా నీళ్ళనుండి భయంకరమైన పాప రూపం కనిపిస్తుంది. అది చూసిన జనని నిచ్చెననుండి గట్టిగా అరుస్తూ కిందపడుతుంది.



జనని కోసం ఎదురుచూస్తున్న రాధమ్మ మేడపైనుండి వచ్చిన అరుపులు విని, పరిగెత్తుకుంటూ వెళ్ళి జనని కిందపడి ఉండడం చూస్తుంది. 'అయ్యో ఏమయ్యిందమ్మ ఇలా పడ్డారు' అంటూ అడుగుతుంది. ఖంగారుగా జనని ఆ నీళ్ళ ట్యాంక్‌లో ఎవరో ఉన్నారు రాధమ్మ, అని చెబుతుంది. నీళ్ళ ట్యాంక్‌లో ఎవరుంటారమ్మా నేను చూస్తానాగండి మీరు. అని నిచ్చెన ఎక్కి చూస్తుంది. తనకి అక్కడ ఎవరూ ఉన్నట్టు కనిపించక పోయేసరికి ఇక్కడ ఎవరూ లేరమ్మా అని నిచ్చెన దిగుతుండగా మళ్ళీ జననికి ట్యాంక్‌పైన నుండి చిన్నపాప చేతులు భయంకరంగా బూడిద రంగులో కనిపిస్తాయి. అటు చూడు రాధమ్మ, చిన్న చేతులు ఉన్నాయి అక్కడ, అని భయపడుతూ అరుస్తుంది. అందుకు రాధమ్మ మళ్ళీ ఎక్కిచూసి, ఇక్కడేమి లేదమ్మ అంటూ ఇంట్లోకి తీసుకెళుతుంది.



జననికి జరిగిందంతా రాఘవకి ఫోన్‌చేసి చెబుతుంది రాధమ్మ. వెంటనే రాఘవ చాలా ఖంగారుతో ఇంటికొచ్చి జననిని హాస్పిటల్‌కి తీసుకెళ్ళి జరిగిన విషయాన్ని డాక్టర్ రామకృష్ణ గారికి వివరిస్తాడు. అందుకు డాక్టర్ రామకృష్ణ ఇలా అంటాడు. ఇలా చూడండి ఈ టైమ్‌లో ఇలాంటివి చాలా జరుగుతుంటాయి. చాలా మంది చాలా రకాలుగా డిస్టర్బ్ అవుతుండడం కామన్, దానికి మీరేమ్ టెన్షన్ అవ్వకండి, స్కానింగ్ రిపోర్టులో చూసి.. పాప కూడా బానే ఉంది, జనని నువ్వే కాస్తవీక్‌గా ఉన్నావ్, కాస్త రెస్ట్ తీసుకో, ఎక్కువ ఏమీ ఆలోచించకు, నీచుట్టూ ఏదన్నా వింతగా జరిగితే అదంతా నిజం కాదు అనుకో, సరేనా. అని ధైర్యంచెప్పి రిపోర్టు చేతికిస్తాడు. రిపోర్టు తీసుకొని జనని, రాఘవ కారులో ఇంటికి వెళ్తుంటారు. జననికి ముందున్న అద్దంలో కార్ వెనక సీట్‌లో ఒకపాప కూర్చున్నట్టు కనిపించి వెనక్కి తిరిగి చూస్తుంది. ఆ సీట్‌లో హాస్పిటల్ రిపోర్టు తప్ప ఏమి ఉండదు. అద్దంలో మాత్రం పాప కూర్చొని కోపంగా చూస్తున్నట్టు కనిపిస్తుంది. జననిని గమనిస్తున్న రాఘవ 'ఏం అయ్యింది, ఎందుకలా టెన్షన్ పడుతున్నావ్' అని అడిగితే అద్దంలో చూయిస్తుంది. అందులో ఏంలేదు జనని, ఇల్లొచ్చింది పదా, అని ఇంట్లోకి తీసుకెళతాడు రాఘవ.

రాధమ్మ లంచ్ రెడీ చేసిపెట్టింది. 'ఇప్పుడెలా ఉంది అమ్మా' అని జననిని అడుగుతుంది రాధమ్మ. కానీ జనని ఏమి సమాధానం ఇవ్వకుండా వెళ్ళి కూర్చుంటుంది.

రాఘవ, జనని పక్కకి కూర్చొని 'రేపు హాలిడే కదా బంగారం, నేను నీతోనే ఉంటా సరేనా' అని దగ్గరికి తీసుకుంటాడు. రాఘవ వాళ్ళ ఫ్రెండ్స్‌కి కాల్‌చేసి 'రేపు సండే కదరా అందరు ఇంటికి వచ్చేయండి క్రికెట్ ఆడుదాం' అని చెప్తాడు.

మరుసటి రోజు ఉదయం రాఘవ పిలిచినట్టుగానే రాఘవ ఫ్రెండ్స్ అందరు వాళ్ళింటికొస్తారు. ఏంట్రా అంతా రెడీనా అని రాఘవని అడుగుతారు.





మీరు రాకముందే అంతా సిద్దం చేశానురా, మనం స్టార్ట్ చేయడమే లేట్ అంటూ గ్రౌండ్‌లోకి వెళ్తారు. జనని కూడా గ్రౌండ్‌లో టేబుల్ దగ్గర కూర్చుంటుంది. రాధమ్మ జ్యూస్ చెయ్యటానికి పండ్లు తీసుకొని వచ్చి జనని దగ్గర కింద కూర్చుంటుంది. వీళ్ళిద్దరూ రాఘవ, వాళ్ళ ఫ్రెండ్స్ ఆడే క్రికెట్ మ్యాచ్ చూస్తుంటారు. క్రికెట్ ఆడుతుండగా, రాఘవ బౌలింగ్ చేస్తున్న సమయంలో బాల్ వెళ్ళి చెట్లలో పడుతుంది. రాఘవ వాళ్ళ స్నేహితులందరు, రాఘవ వెళ్ళి బాల్ తీసుకొనిరమ్మంటారు. అప్పుడు రాఘవ బాల్ కోసం వెళ్ళగానే బాల్ చెట్లలో కనిపిస్తుంది. బాల్ తీసుకుందాం అనే సమయంలో బాల్ దానంతట అదే ముందుకు వెళుతూ ఉంటుంది. దాన్ని వెంబడిస్తూ రాఘవ కూడా వెళ్తాడు. బాల్ ఒక దగ్గర ఆగుతుంది. బాల్ తీసుకుని రాఘవ లేచి ఎడమవైపు చూడగానే ఒక పదేండ్ల పాప కనిపించి తనదగ్గరకు రమ్మని పిలుస్తుంది. రాఘవ ఒక అడుగు ముందుకు వేయగానే 'రేయ్ బాల్ తేవటానికి ఎంతసేపు రా' అంటూ వెనకనుండి వాళ్ళ స్నేహితుడు పిలువగానే వెనక్కి తిరిగి 'ఆ వస్తున్నాను రా' అని చెప్పి మళ్ళీ ఎడమపక్క చూసేసరికి ఆ పాప కనిపించదు. ఏంటో నా భ్రమ అనుకొని వెళ్ళి మళ్ళీ క్రికెట్ ఆడుతాడు.



క్రికెట్ మధ్యలో అందరు రాధమ్మ చేసిన జ్యూస్‌తాగి కాసేపు విశ్రాంతి తీసుకొని మళ్ళీ అలసిపోయేవరకు ఆడి... మధ్యాహ్నం భోజనం చేసి వెళ్ళిపోతారు. చూస్తు ఉండగానే రాత్రి అయింది. జననికి చిన్నపాప ఏడుపు శబ్దం వినిపిస్తుంది. ఏది నిజం కాదు అని డాక్టర్ రామకృష్ణ చెప్పిన మాటలు గుర్తొచ్చి చెవులు మూసుకొని పడుకుంటుంది. అయినా కూడా ఏడుపు శబ్దం ఆగదు. అందుకు జనని లేచి రాఘవని లేపి ఏదో ఏడుపు శబ్దం వినిపిస్తుందని చెప్తే 'ఏం లేదు పడుకో' అని కనీసం లేవకుండానే చెప్తాడు. జనని ఇక చేసేదేం లేక లేచి మెట్లు దిగి వెళ్తూ ఎవరది, అంటూ చూస్తుంది. బయటనుండి శబ్దం వినిపిస్తుందని గమనించి బయటికి వెళ్ళి చూస్తుంది. అక్కడ కూడా ఎవరు ఉండకపోయేసరికి వెనక్కి తిరిగేలోపు గేట్ దగ్గర చూస్తుండడం గమనించి, చోటు దగ్గరికి వెళ్ళి 'ఏం అయింది చోటు' ఈ టైంలో ఇక్కడ ఏం చేస్తున్నావ్.. అని అడిగితే ఏం సమాధానం ఇవ్వకుండా పైకిమాత్రమే చూస్తుంటాడు. పైనేమి ఉందిరా అని జనని కూడాపైకి చూస్తుండగా...



జననిని చోటు అక్కడే వదిలేసి ఇంట్లోకి పరిగెత్తుకుంటూ వెళ్ళి వాళ్ళ అమ్మ పక్కన పడుకుంటాడు. జననికి ఇంటిమేడమీద చిన్న పాప నిల్చొని 'ప్లీజ్ నన్ను కాపాడు.. ప్లీజ్ నన్ను కాపాడు జనని' అంటూ ఏడుస్తుంది. వెంటనే జనని పరిగెత్తుకుంటూ మేడపైకెళుతుంది. అప్పటివరకు ఏడ్చిన ఆ పాప జనని పైకిరావటం చూసి భయంకరంగా నవ్వుతూ కిందికి దూకుతుంది. 'ఆగు.. ఆగు..' అని అంటు జనని వెళ్ళేసరికి పాప దూకి కింద ఉన్న కార్‌మీద పడుతుంది. అది చూసేసరికి ఒంటినిండా గాయాలతో పాప నోటినుండి రక్తం కక్కుతూ కనిపిస్తుంది. అది చూసిన ఆమె చాలా భయంతో కిందపడుతూ లేస్తూ ఇంట్లోకి వెళ్ళి రాఘవని పిలిచి ఏడుస్తూ 'అక్కడ ఒక చిన్నపాప, అక్కడొక చిన్నపాప' అంటూ లేపుతుంది. రాఘవ లేచి 'సరే సరే కూల్ కూల్‌గా ఉండు ఏం కాదు, నేను ఉన్నా కదా' అంటూ దగ్గరికి తీసుకొని పదా మనం వెళ్ళి చూద్దాం అని బయటికి తీసుకెళతాడు.



ఎక్కడ అని అడిగితే, కార్‌పైన ఉంది, అని కళ్ళు మూసుకొని చూపిస్తుంది జనని, ఒక్కసారి కళ్ళుతెరిచి చూడు అక్కడేమి లేదు అంటాడు. జనని చూసి 'లేదు నేను ఇందాక చూశాను, ఒక చిన్నపాప పింక్ కలర్ ఫ్రాక్‌లో ఉంది, ఆపైనుండి దూకి కార్‌పైన పడింది. ఒళ్ళంతా గాయాలే, రాఘవ, నన్ను నమ్ము' అంటూ చాలా ఏడుస్తుంది. అప్పుడు రాఘవ 'అలాగే నేను నిన్ను నమ్ముతున్నాను. ఇప్పుడైతే మనం ఇంట్లోకి వెళ్దాం' అని జననిని లోనియికి తీసుకెళ్ళి వాటర్ తాగించి పడుకోబెట్టి ఎందుకిలా అవుతుందా? అని ఆలోచిస్తూ కూర్చుంటాడు. రాఘవ డ్యూటికి వెళ్ళిన తర్వాత జనని చాలా భయంతో ఏడుస్తుంది. రాఘవకి కాల్‌చేసి టెంపుల్‌కి తీసుకెళ్ళమని అడుగుతుంది. 'సరే ఈవినింగ్ రాగానే వెళ్దాం' అని చెప్పి 'ఏమన్నా తిన్నావా' అని మొదలుపెట్టి సాయంత్రం వరకు మాట్లాడుతూనే ఉంటాడు. 'సరే నేను ఇంటికొస్తున్న రెడీగా ఉండు, మనం గుడికెళదాం' అని చెప్పి ఫోన్ పెట్టేస్తాడు. రాఘవ ఇంటికొచ్చే సరికి జనని తీసుకెళ్ళవలసినవి సిద్ధం చేస్తుంటుంది.

ఇంటికొచ్చి జననిని చూసిన రాఘవ 'ఏంటి మేడమ్ మీలో ఇంత చేంజ్?' అని అడుగుతాడు. ఏం చేంజ్‌రా, నాలో చేంజ్ ఆ, నా డ్రెసింగ్‌లోనా? అని అంటుంది. రెండింటికీ బంగారం అని దగ్గరికి తీసుకుంటాడు. నువ్వే కదా నా ప్రాబ్లంని సాల్వ్ చేసావ్ అని అంటుంది.

నేనేం చేశాను బంగారం ఇప్పుడు అని అడుగగా.. ప్రొద్దున్నుండి నాతో మాట్లాడుతూ నా మూడ్ చేంజ్ చేశావ్, అలా నీతోనే మాట్లాడుతూ ఉంటే అన్నీ దూరమైపోయినై అని నవ్వుతూ అంటుంది. 'అవునా సరే పదా గుడికెళదాం' అని వెళుతుండగా కార్‌కి ఎదురుగా నల్లపిల్లి ఎదురొస్తుంది. అప్పుడు జనని 'రాఘువ ఇదేంటి నల్లపిల్లి ఎదురుపడింది. ఇలా జరగొద్దు అని అంటారు కదా' అని అనగా జననికి ఏం ఎదురుచెప్పలేక 'సరే ఇప్పుడేం చేద్దాం మరి' అని అడుగుతాడు. 'కార్ కొద్దిగా వెనక్కి తీసుకెళ్ళి ఆపి మళ్ళీ స్టార్ట్ చెయ్యి' అంటు మాట్లాడుతుంది.

జనని చెప్పినట్టుగానే సరే అని కార్ కొద్దిదూరం వరకు వెనక్కితిప్పి ఆపి 'ఇక వెళ్దాం' అని అడగగానే జనని చిరునవ్వుతో అలాగే వెళ్దాం అని స్పందించగా... రాఘువ స్టార్ట్ చేసి టెంపుల్‌కి తీసుకెళతాడు. గుడికి కుడివైపున కార్ పార్కుచేసి గుడికి ముందున్న రావిచెట్టు వద్దకు వెళుతుండగా అక్కడ వెలుగుతున్న దీపం ఆరిపోవడం అక్కడున్న స్వామి గమనిస్తాడు. వారిని దుష్టశక్తి వదలదని, అది ఒక కోరిక తీరని ప్రేతాత్మ అని, మీరింక ఆలస్యం చేస్తే మీ ప్రాణాలకే ప్రమాదం అని గట్టి గట్టిగా రాఘువ, జననిలను చూస్తూ అరుస్తుంటాడు. జనని చాలా భయపడుతూ చెట్టుకి నమస్కరిస్తుంది. రాఘువ మాత్రం స్వామి చెప్తున్నా ఏం పట్టించుకోకుండా జననని తీసుకొని గుడిలోకి


ॐ

వెళతాడు. గుడిలో స్వామికి వారు తెచ్చిన పువ్వులు, కొబ్బరికాయ ఇచ్చి అమ్మవారి దర్శనం చేసుకుంటారు. అమ్మవారి ముందు కొబ్బరికాయ కొట్టిన స్వామి, కొబ్బరికాయ మొత్తం పుచ్చిపోయినట్టు కనిపించడంతో వీరేదో బలమైన సమస్యలో చిక్కుకున్నారని గ్రహించి జననికి ఒక కంకణదారం ఇస్తాడు. ఆ దారం గుడిలో అమ్మవారి పాదాలవద్ద పూజలు చేసినది. ఆ దారం తీసుకున్న జనని వెంటనే చేతికి స్వామితోనే కట్టించుకుంటుంది. రాఘవ కూడా ఏం ఆపలేకపోతాడు. వారు తిరిగి వెళ్ళేసరికి ఇల్లంతా గందరగోళంగా ఉంటుంది. అదంతాచూసిన వీళ్ళిద్దరికి మాటలు కూడా రావు.. రాఘవ ధైర్యం తెచ్చుకొని రాధమ్మని పిలుస్తుంటాడు. రాధమ్మ బయట గార్డెన్‌లో మొక్కలకి నీళ్ళు పడుతుంటుంది. రాఘవ కోపంతో 'రాధమ్మ నేను అంతసేపటినుండి పిలుస్తుంటే ఇక్కడేం చేస్తున్నావ్' అని అనేలోపు రాధమ్మ నీళ్ళపైపుని కిందపడేసి పరిగెత్తుకుంటు రాఘవ దగ్గరికి వెళ్ళి 'ఏం అయ్యింది అయ్యగారు' అని అడుగుతుంది. 'ఇంట్లో ఇదంతా ఏంటి' అని అరుస్తాడు. ఇంట్లోకి వచ్చి చూసిన రాధమ్మకి ఏమి అర్థం కాకపోవడంతో 'నాకేం తెలీదయ్యా' ఈ సమానంతా ఎందుకిలా పడ్డాయో నిజంగానే నాకేం తెలిదయ్యా అంటూ ఖంగారుపడుతుంది. ఇదంతా చూస్తున్న జననికి ఏం అర్థంకాక తలపట్టుకుంటుంది.

'నీకొడుకెక్కడ రాధమ్మ' అంటూ కోపంగా అడుగుతాడు. ఇక్కడ ఎక్కడో ఉండాలి అయ్యా అంటూ సమాధానం ఇస్తుండగా.. చోటు స్టోర్ రూమ్‌లో నుండి బొమ్మతో ఆడుకుంటు బయటికి రావడం చూసి రాఘవ చోటు చెవుని పట్టుకొని ఇదంతా నువ్వే చేశావ్ కదా అని చేయిలేపగా జనని 'చిన్న పిల్లాడు రాఘవ వదిలేయ్' అని ఆపుతుంది. అదే సమయంలో స్టోర్‌రూమ్‌లో నుండి పిల్లి పరుగెత్తడం అక్కడున్న వాళ్ళందరు చూస్తారు. దానితో ఇదంతా ఆ పిల్లేచేసిందని అనుకుంటారు. అంతలో రాధమ్మ 'అయ్యా మరేం ఖంగారుపడకండి నేను ఇదంతా శుభ్రం చేస్తాను' అని చెప్పగా రాఘవ అనవసరంగా తిట్టానని ఏమి మాట్లాడకుండా అక్కడినుండి వెళ్ళిపోతాడు. నువ్వేం బాధపడకు రాధమ్మ, ఇక్కడ జరిగిందేమి మనసులో పెట్టుకోకు, అంటూ చోటుకి చాక్‌లెట్ ఇచ్చి ఆడుకో చోటు అంటూ నవ్వుతుంది జనని. చాక్‌లెట్ తీసుకున్న చోటు నవ్వుతూ వెళ్ళి ఆడుకుంటాడు. ఎంత ప్రయత్నించినా జనని మనసు ఒక్కచోట ఉండదు.

ఇంట్లో జరుగుతున్నవి మరియు బయట గుడికి వెళ్ళేటప్పుడు పిల్లి అడ్డువచ్చింది, గుడి దగ్గర స్వామి చెప్పింది అంతా కూడా పదే పదే గుర్తుకురావటం, అవే కలలై నిద్రకూడా పట్టనివ్వకుండా చేస్తాయి. ఆఫీస్‌కి వెళ్ళిన రాఘవ రమేశ్‌తో నువ్వుపంపిన పనిమనిషి

చాలా హెల్ప్‌ఫుల్‌గా ఉంది, చాలా థ్యాంక్స్ అని చెప్పగా 'నేను ఆ పనివాడినే పంపలేదురా ఇంకా' అని సమాధానమిస్తాడు. మరుసటిరోజు జనని కిటికినుండి బయటికి చూస్తూ దీనంగా ఆలోచిస్తుంది. అది చూసిన రాఘవ జనని దగ్గరికి వెళ్ళి ఏం అయ్యిందని అడగగా కాసేపటికి మౌనంతో తన గతమంతా గుర్తుచేసకుంటుంది జనని. రాఘవ జనని చెయ్యిముట్టి ఏం అయ్యిందని కదిలించగా ఒక్కసారిగా ఉలిక్కిపడి నీతో ఇంతవరకు చెప్పని విషయం ఒకటుంది, అదే నా గతం... అంటూ తన గతాన్ని మొదలుపెట్టింది.



## 3వ భాగం

మాది వీర్ణపల్లి అనే ఊరు. మా ఇల్లు, ఊరుకి చాలాదూరంగా ఉన్న అడవి ప్రాంతంలో ఉండేది. అటుపక్క మేము తప్ప ఎవరు ఉండేవారుకాదు. మేము ఏడుగురం, నాకు ఆరుగురు అక్కలు. నేను పురిట్లోనే తల్లిని పోగొట్టుకున్నాను. మా అమ్మ చనిపోతూ మా నాన్న దగ్గర ఒకమాట తీసుకుంది. అదేంటంటే ఆడపిల్లలకోసం నువ్వు మరోపెళ్ళి చేసుకోవాలని, చిన్నపిల్లని చూసుకోవటానికైనా ఒక అమ్మ కావాలి, అంటూ కన్నుమూసింది.

మా అమ్మ చెప్పినట్టుగానే నాన్న నాకోసం మరో పెళ్ళి చేసుకున్నాడు. ఆవిడపేరు కనకమ్మ. ఎక్కడనుండి వచ్చిందో గానీ మా బ్రతుకంతా సర్వనాశనం అయ్యింది. ఆవిడ మమ్మల్ని బాగాచూసేది కాదు. ఎప్పుడు చూసినా పచ్చి మాంసం కోరేది. ఇంట్లో ఒక్క పని చేసేదికాదు. పనిఅంతా మా అక్కలతో, చిన్నపిల్లనని చూడకుండా నాతో కూడా చేయించేది. నాన్న వచ్చేసరికి మళ్ళీ ఏమి తెలియని దానిలా నటించేది. కానీ మా పిన్నిచేసే ప్రతిపనిని నేను మానాన్నకు చెప్పటం గమనించిన మా పిన్ని నన్ను మా నాన్నని వేరుచేయాలని నిర్ణయించుకుంది. నామీద మా అక్కలకి చాడీలు చెప్తూ అక్కలనుండి నన్ను విడదీసింది. మా నాన్న అడవిలో నుండి కోసుకొచ్చిన పండ్లు అందరికి సమానంగా పంచి చిన్నపిల్లనని నాకు ఒకటి



ఎక్కువగా ఇచ్చేవాడు. అది మా అక్కలకు నచ్చలేదు. మా పిన్ని చెప్పిన మాటలు విని నన్ను ద్వేషించడం మొదలుపెట్టారు. మేము మా ఇంటి ముందున్న వాగుదగ్గర స్నానాలు చేసేవాళ్ళం. అలా ఒకరోజు మా నాన్న నాకు స్నానంచేయించి బట్టలువేసి వాగుఒడ్డున సూర్యకిరణాల కోసం ఎండలో నిలబడమని చెప్పి ఇంట్లోకి వెళ్ళిన తరువాత మా అక్కలు నా వెనకనుండి నీళ్ళల్లో తోసేశారు. చాలాసేపటి వరకు ఊపిరి ఆడక చాలా ఇబ్బంది పడ్డాను. ఇంటినుండి గమనించిన నాన్న పరిగెత్తుకుంటూ వచ్చి నన్ను పైకి తీసుకొచ్చి కడుపులో నిండిన నీళ్ళని బయటికి తీసేసి నన్ను ఇంట్లోకి తీసుకెళ్ళి మా అక్కలకు 'ఎవరు తోసేశారు' అని అడగగా చెల్లే కావాలని దూకింది నాన్న, అని అబద్ధం చెప్పారు. ఈ పనికూడా మా పిన్నే చేయించింది అని నాకు అర్థం అయ్యింది. మా పిన్ని వంటలు అస్సలు బాగాచేసేది కాదు. ఒకరోజు నేను తినకుండా ఉన్నది చూసిన మా నాన్న, ఆమెని తిట్టడంతో మా నాన్నలేని సమయం చూసి నాకు పిన్ని కోసి వండిపెట్టింది. నేను తినను అని ఏడ్చినా కూడా బలవంతంగా తినిపించింది, అందుకు ఒకవారం పాటు వాంతులతో పాటు జ్వరం కూడా వచ్చింది. ఇకనుండి జరిగే ఏ విషయాన్ని మా నాన్నకి చెప్పినా మా నాన్నని, నన్ను ఇద్దర్ని చంపేస్తా అన్నది. అందుకు నేనేమి చెప్పకుండా ఉన్నాను. నాన్న నాకు ఒంట్లో బాలేదని





అన్నం తినిపించి ఆడుకోవడానికి పంపిస్తే నేను అక్కల దగ్గరికి ఆడుకుందాం అని వెళ్ళేదానిని కానీ వాళ్ళు నన్ను పట్టించుకోవడం మానేశారు. నన్ను ఎక్కడికి తీసుకెళ్ళేవారు కాదు.

మరొకరోజు నేను మా ఇంటిముందున్న వాగుదగ్గర ఆడుకుంటూ ఉండగా వేటపులి వచ్చింది. అదిచూసిన మాపిన్ని ఇంట్లోకెళ్ళి తలుపేసుకుంది. పులి నావైపు వస్తుందన్న విషయం కూడా నాకు తెలీదు. పులి నన్నుచూసి నావైపుగానే నడుస్తూ మెల్లిగావచ్చి నా వెనక నిలబడి ఉన్నది. నేను నీళ్ళలో చూసి వెనక్కి తిరిగిచూశాను. పులి నావైపుగానే వస్తుంది. ఆ... సమయం నాకు ఏమి చెయ్యాలో అర్థంకాక నా పక్కన ఉన్న కర్రపట్టుకొని నిల్చున్న. అదే సమయంలో పులికి నాకు మధ్యలో మేకపిల్ల వచ్చినిల్చుంది. మేకను చూసిన పులి దాన్ని నోట్లో పట్టుకొని అక్కడినుండి వెళ్ళిపోయింది. అంతలో మా నాన్న వచ్చి నన్ను అక్కడినుండి తీసుకెళ్ళాడు. అలా జరిగిన రెండురోజుల తరువాత మా నాన్నకి పక్షవాతం వచ్చి ఒక కాలు, ఒక చెయ్యి పడిపోయాయి. పనిచెయ్యటం మానేసి ఇంట్లో మంచం పట్టాడు. అందుకు మా పిన్ని మమ్మల్ని పనికి పంపించి, మేము తెచ్చినవి మాకు వంటిపెట్టేది. ఆడపిల్లలని చూడకుండా మాతో కట్టెలు కొట్టించడం, నీళ్ళు మోయడం, దూరపు చెట్లనుండి పండ్లు



తెచ్చివ్వడం చేసేది. ఇంటికి వచ్చిన తరువాత నేను నాన్నకి అన్నం తినిపించి కాలుకి, చేతుకి చెట్లనుండి చేసిన ఆయుర్వేద మందులు పట్టించి నాన్న పక్కనే పడుకునేదాన్ని. అలా.. చూస్తూ చూస్తుండగానే నాకు పదేళ్ళు వచ్చాయి. ఒకరోజు రాత్రి అందరం నిద్రపోయిన తరువాత మా పిన్ని బయటకువెళ్ళి తలుపేసేసి తలపైనుండి చీరకొంగు కప్పుకొని అడవిమధ్యలో నుండి వెళ్ళటం నేను కిటికీనుండి చూశాను. నాకు భయంవేసి పడుకున్నాను. ఆవిడ అలా వెళ్ళడం నేను మొదటిసారి చూశాను. ఆ తరువాత రోజునుండి గమనిస్తే తెలిసిన విషయం ఏంటంటే అందరు పడుకున్న తరువాత రోజూ అడవిమధ్యలో నుండి ఎక్కడికో వెళ్ళి చాలాసేపటికి తిరిగి వస్తుంది. మళ్ళీ తెల్లవారిన తరువాత ఏమి తెలియనట్టు ప్రవర్తించేది. అలా రాత్రివేళ లేచి వెళ్ళివచ్చేది. నేను గమనిస్తున్నానని ఆమెనన్ను కిటికి దగ్గరచూసి నా దగ్గరికి వచ్చి ఏమి చూస్తున్నావ్ అని ఒక్కసారిగా గట్టిగా అడిగింది. ఏమిలేదు, నిద్ర రావట్లేదు అని చెప్పగా నా జుట్టు పట్టుకొని లేదు, నువ్వు నన్ను చూశావు. రోజు నన్ను గమనిస్తున్నావు కదా అంటూ బయటికి తీసుకెళ్ళి పచ్చి కర్రలతో చాలా కొట్టింది. అదిచాలక నన్ను శాశ్వతంగా మా వాళ్ళ నుండి దూరం చెయ్యటానికి ఒక పథకం వేసింది.









మా అక్కలని పిలిచి అడవిలో నుండి పండ్లు తీసుకొని రండి అని చెప్పగా, మా అక్కలు 'అలాగే చిన్నమ్మ' అని వెళ్తుండగా ఆగండి మీ చెల్లిని కూడా తీసుకెళ్ళండి అని అంటూ ఏవో సైగలు చెయ్యటం నేను చూశాను. మా పిన్ని చెప్పినట్టుగానే మేము అడవిలోకి నడుచుకుంటూ చాలా దూరం వెళ్ళాము. దాదాపు పదహారు కిలోమీటర్లు దూరం దాకా నడిచివెళ్ళగా ఒక ముప్పై అడుగుల చెట్టుకి చాలాపండ్లు ఉన్నాయి. అవి మొర్రిపండ్లు, అవి తెంపటానికి వచ్చిన మేము కిందఅందిన పండ్లు అన్ని తెంపేశాము. చెట్టుకి పైనభాగంలో చాలాపండ్లు ఉండడం చూసిన మా అక్కలు 'ఆ పండ్లు ఎవరు తెంపుతారు? చెట్టు ఎవరికి ఎక్కొస్తుంది' అంటూ మెల్లిగా నావైపు చూశారు. అందుకు నేను 'నాకు ఎక్కరాదు అక్క నేను ఎక్కను' అని ఎంత బ్రతిమిలాడిన వినకుండా 'మేము ఉన్నాంగా ఎక్కిస్తాం నువ్వు ఆ పండ్లన్ని తెంపగానే నిన్ను జాగ్రత్తగా దించుకుంటాం సరే నా' అని చెప్పి చెట్టెక్కిచ్చారు. చెట్టెక్కిన నేను పండ్లన్ని తెంపుతూ నాఎత్తు గుల్ల నింపాను. మా అక్కలు మాత్రం చెట్టుకింద కూర్చొని నేనుతెంపిన పండ్లు అన్ని తింటూ గుల్లని ఖాళీ చేస్తున్నారు. మళ్ళీ మళ్ళీ గుల్లమొత్తం నింపుతూ చెట్టుపై వరకు ఎక్కేశాను. గుల్లనిండింది. చూసిన మా పెద్దక్క గుల్లకి పెద్ద కట్టెలు జోడించగానే మిగతా అక్కలు దాన్నిలేపి తీసుకొని పద ండి ఇంటికి వెళ్దాం, అని





వెళుతుండగా నేను చాలా పిలిచాను, అరిచాను, నన్ను కిందికి దించమని చాలా ఏడ్చాను. కనీసం వెనకకి కూడా తిరిగి చూడకుండా నన్ను అక్కడ వదిలేసి వెళ్ళిపోయారు. అంత దట్టమైన అడవిలో సాయంత్రం కాగానే చీకటి పడడంతో నేను చాలా భయపడుతూ ఏడుస్తూ గడిపాను. ఆరాత్రి నాకు తెలీకుండానే ఆ చెట్టుపైన పడుకుండిపోయాను. మరుసటిరోజు తెల్లవారుఝామున నా చేతిపైనుండి ఏదో పడినట్టుగా అనిపించి కళ్ళు తెరిచి చూసేసరికి నా ఎదురుగా పెద్దపాము ఉంది. అది చూడటానికి చాలా భయంకరంగా బూడిదరంగులో ఉంది. అదిచూసిన నేను భయంతో ఒక్కసారిగా చెట్టుపైనుండి కిందపడ్డాను. ఆ పాము నన్ను చూసిన విధానం నేను ఇప్పటికి మరిచిపోలేకపోతున్నాను. అలా చెట్టుపైనుండి కిందపడ్డ నాకు తలకి తీవ్రమైన గాయం అయ్యి రక్తం కారుతుంది. మరోవైపు నాకు చాలా దాహం వేస్తుంది. ఒంట్లో ఓపికలేక, నీరసించిపోయాను. అలా నీళ్ళకోసం వెళ్తున్న నాకు కొద్దిదూరంలో చిన్న నీటి గుంత కనిపించింది. అదిచూసిన నేను చాలా సంతోషించి నీళ్ళు తాగటానికి అక్కడికెళ్ళి నీళ్ళు తాగాను. దాహం తీర్చుకున్న తరువాత ఇంటిని వెతుకుతూ నడవగా ఎవరో నలుగురు నా ముందు వింత వేషాలతో నిలబడ్డారు. వాళ్ళని చూడటానికి అచ్చం అడవి క్రూరమృగాల



రూపంలో మనుషులు. అందులో ఒకడు 'అన్న లేత మాంసం' అని పక్కనోడితో అనడం నేను విన్నాను. వాళ్ళు నన్ను ఎత్తుకెళతారన్న భయంతో పరుగులు తీశాను. నన్ను తరుముకుంటూ వచ్చి వాళ్ళ ప్రాంతానికి తీసుకెళ్ళారు. అక్కడ అడుగుపెట్టిన నేను చాలా ఘోరాలు చూశాను. అక్కడ ఒక అతను మనిషిచేయి తినటం, మరోపక్క ఒక అతను ఒక కుండతో రక్తంత్రాగటం, బ్రతికున్న మనిషి శరీరాన్నికోసి తినటం, మనుషులు మేకలను, గొర్రెలను కోసి ఎలాగైతే చెట్టుకు వెళాడదీస్తారో అలాగే వీళ్ళు మనుషులను కోసి వెళాడదీయం చూసిన నాకు కళ్ళు తిరిగాయి. నన్ను తీసుకెళ్ళి నాచేతికి తాడుకట్టి ఆ తాడును చెట్టుకి కట్టి, నా కాళ్ళు రెండు కట్టేశారు. అలసటతో నేను చెట్టుకి ఆనుకొని నిద్రిస్తున్న సమయంలో నా కాళ్ళకి ఏదోవచ్చి తగిలినట్టు అనిపించి లేచి భయపడి గట్టిగట్టిగా అరిచాను. అక్కడ నన్ను చూసినవ్వుతూ ఆ పుర్రెను తీసుకొని కాళ్ళతో తన్నుకుంటూ ఆడుకున్నారు. నేను బిక్కుబిక్కుమంటూ భయంతో కన్నీరుపెట్టాను. ఇంకా ఎన్ని ఘోరాలు చూడాలని విషయం ఆలోచిస్తూనే నాలో వణుకుపుట్టింది. ఎలాగైనా అక్కడినుండి బయటపడదాం అనుకున్నాను. కానీ అదే సమయంలో నా వయస్సుగల ఆడపిల్లని ఎత్తుకొచ్చారు. నేను ఎలాగో అలాగా తప్పించుకొని పారిపోతున్న సమయంలో



గట్టిగట్టిగా అరుపులు, కేకలు ఏడుస్తున్న శబ్దాలు వినిపించాయి. అది విన్న నేను ఒక పెద్ద బండచాటునుండి చూసేసరికి ఆ అమ్మాయిని రంపంతో తలకోస్తున్నారు. అదిచూసి ఒక క్షణంకూడా ఆలస్యం చేయకుండా పరుగులు తీశాను. అలా నన్ను గమనించిన ఒక రాక్షసుడు నా వెంటపడ్డాడు. వాడినుండి తప్పించుకొని రోడ్డువరకు చేరుకున్నాను. నాకు నా ఒంట్లోశక్తి నశించి రోడ్డుపైన పడిపోయాను. నన్నుచూసి ఒక కారుఆగి అందులో ఉన్న దంపతులు (సరళ, రమేష్) నావైపుగా వచ్చి నా పరిస్థితిని గమనించి, వాళ్ళ ఇంటికి తీసుకెళ్ళి నాకు జరిగిన గతాన్ని తెలుసుకున్న వారు ఇక చేసేదేమిలేక నాకు పునర్జన్మనిచ్చారు. అలా ఆశ్రమంలో మొదటిసారి నిన్నుచూసి నీతో మాత్రమే మాట్లాడాలనిపించి ఇక్కడివరకు వచ్చాను. అసలు అమ్మ ప్రేమనే తెలియని నాకు నువ్వు ప్రాణంకన్నా ఎక్కువగా చూసుకున్నావ్. ఈ జన్మకి ఇది చాలని గతంలో జరిగిందంతా మర్చిపోదామని అనుకున్నాను. కానీ అవ్వే పీడకలలై నన్ను చంపేస్తున్నాయి.. అంటూ కంటతడి పెట్టుకుంది. ఇదంతా విన్న రాఘవకి చెమటలుపట్టి నోటినుండి మాటలు రాలేవు. ఆ మౌనంలో ఒక్కసారిగా అతని అమ్మానాన్నల ప్రమాదం గుర్తొచ్చి ఉలిక్కిపడ్డాడు.

మరికొద్దిసేపటి తరువాత 'నీతోపాటు ఆ ప్రాంతానికి ఎత్తుకొచ్చిన ఆ పాప ఎలా ఉంటుందో

ఏవైనా పోలికలు చెప్పగలవా' అంటూ ఖంగారుపడుతూ జననిని అడుగుతాడు. 'పింక్ కలర్ ఫ్రాక్ రాఘవ' అని జనని చెప్పగా 'వయసు ఎంత ఉంటుంది' అని వెంటనే ప్రశ్నిస్తాడు. 'దాదాపు ఒక పదేండ్లు ఉంటాయి కావచ్చు' ఇంకా.. తన మెడలో ఒక రుద్రాక్ష కూడా ఉంది. నేను తనని అస్సలు మరిచిపోలేకపోతున్న అంటూ బాధపడుతుంది.



# 4వ భాగం

రాఘవ ఒక్కసారిగా కుప్పకూలిపోతాడు. అది చూసి జనని 'ఏమి అయ్యింది' అంటూ రాఘవ భుజంపైన చెయ్యేసి అడగగా 'తను అక్షర నాచెల్లెలు' అని చెప్పగా జననికి గుండెలో దడుకుపుట్టింది. జననిని చూస్తూ రాఘవ తను ఆశ్రమంలో చేరటానికి గల కారణం చెప్తాడు.

మా అమ్మా నాన్న ప్రేమవివాహం చేసుకున్నారు. అలా పెళ్ళయిన సంవత్సరానికి మేమిద్దరం పుట్టాము. కవలలు పుట్టారని మా నాన్న సంతోషించి ఇద్దరికి ఒకేరకమైన బట్టలుకొని వేశారు. మాకు ప్రతి పుట్టినరోజునాడు మా నాన్న చాలా గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసేవారు. ప్రతి సంవత్సరం మేము మళ్ళీ పుట్టినట్టుగా అనిపించేది. మా చెల్లికి నేనంటే ప్రాణం. మా చెల్లిని ఎవరేమన్నా ఊరుకునేవాడిని కాదు. నేను చూస్తుండగానే మా పదవ పుట్టినరోజు వచ్చేసింది. ఆ రోజు మా చుట్టాల పెళ్ళి ఉండడంతో ప్రొద్దున్నే మా అమ్మ మాకు కొత్తబట్టలు వేసింది. నా చెల్లి పింక్ ఫ్రాక్‌లో చాలా ముద్దొచ్చింది. ఇక దేవుడికి దండంపెట్టి ఇంట్లోనుండి పెళ్ళికి బయల్దేరి అక్కడికి చేరుకున్నాము. మా అమ్మా నాన్న ప్రేమవివాహానికి మాకు దూరమైన మా బంధువులందరు అప్పుడే మాకు దగ్గరైనట్టుగా మా అమ్మకి అనిపించింది. పెళ్ళి పూర్తయిన తరువాత, మేము వచ్చిన దారిలోనే ఇంటికి వెళుతుండగా,


HAPPY BIRTHDAY



ఒక పెద్దలారీ వచ్చి మా కారుని ఢీకొట్టింది. దాంతో నేను స్పృహ కోల్పోయాను. కళ్ళు తెరిచేలోపు నేను మా బాబాయి తుకారాం దగ్గర ఉన్నాను, చుట్టు మా బంధువులంత ఏడుస్తూ కనబడ్డారు. మరోపక్క, నా ఎదురుగా కొద్దిదూరంలో అమ్మ నాన్నలని అంబులెన్సులో ఎక్కిస్తున్నారు. వెంటనే నేను పరిగెత్తుకుంటూ వెళ్ళి చూసేసరికి వాళ్ళు ప్రాణాలతో లేరని అర్థం అయ్యింది. వాళ్ళనలా చూసేసరికి భయంతో కన్నీళ్ళు కూడా రాలేదు. అమ్మ నాన్నల అంత్యక్రియలు తరువాత నాకు తెలిసిన విషయం ఏంటంటే, చెల్లి కనపడకుండా పోయిందని ఎంత వెతికినా దొరకలేదు అని పోలీసులు విచారణలో తేలింది. మరుసటిరోజు రాత్రి మాకు ఆక్సిడెంట్ జరిగిన స్థలానికి వెళ్ళి చూస్తుండగా మా బాబాయి తుకారాం వచ్చి నన్ను మా ఇంటికి తీసుకొచ్చి చాలా నచ్చచెప్పాడు. అయినా నేను వినకపోవడంతో నన్ను అనాధాశ్రమంలో చేర్చాడు. అక్కడ అందరు సంతోషంగా ఆడుకోవడం చూసిన నేను ఎలాగైనా అక్కడినుండి పారిపోయి నాచెల్లి అక్షరతో ముందులాగే సంతోషంగా ఉందాం అనుకున్న, కానీ అక్కడ నువ్వు పరిచయం అయిన తరువాత నాబాధంతా దూరమవుతున్నట్టుగా అనిపించి, నీతోనే జీవితం అనుకొని నిన్ను పెళ్ళిచేసుకున్నాను. అని చాలా బాధతో కన్నీరు కారుస్తూ జరిగిందంతా జననికి చెప్పగా, జనని



నోటినుండి మాలరాక ఒళ్ళంతా చమటలు పట్టేస్తాయి. కొద్దిసేపటి తరువాత ఒక నిర్ణయానికొచ్చి మనం ఆ రాక్షసులని ఎలాగైనా పట్టుకోవాలి జనని అని అంటాడు రాఘవ. 'అప్పుడెప్పుడో చిన్నప్పుడు జరిగింది, ఇప్పటికి మరిచిపోలేకపోతున్న, కానీ ఆ ప్లేస్‌ని అంతగా గుర్తుంచుకోలేకపోయాను. ఇప్పుడెలా వాళ్ళని పట్టుకుంటాం?' అంటూ ప్రశ్నిస్తుంది. అలా వారిద్దరు మాట్లాడుకుంటున్న సమయంలో 'నేను చూపిస్తాను, వాళ్ళున్న ప్రాంతం నాకు తెలుసు, నేను మీకు చూపిస్తా' అంటూ వాళ్ళిద్దరి దగ్గరికి వచ్చాడు. చోటు (రాధమ్మ కొడుకు) నువ్వెవరి గురించి మాట్లాడుతున్నావ్ చోటు అని జనని అడుగగా మాది వీర్ణపల్లి మండలంలో ఉన్న ఒక చిన్నపల్లెటూరు. చుట్టూ అడవి ఉండడంతో చెట్లల్లో, వాగుల్లోకెళ్ళి ఆడుకునే వాళ్ళం. అలాఒకరోజు నేను మా స్నేహితులతో కలిసి అడవిలోకి ఆడుకోటానికి వెళ్ళాను. నీటి ప్రాంతంలో ఆడుకుంటున్న సమయంలో ఒక నలుగురు మనిషి రూపంలో ఉన్న రాక్షసులు మా దగ్గరికి వచ్చారు. వాళ్ళని చూడడం అదే మొదటిసారి. వాళ్ళు మమ్మల్ని ఒక ప్రాంతానికి తీసుకెళ్ళారు. అది వాళ్ళు నివసించే ప్రదేశం అనుకుంటా, అక్కడ వారందరు మనుషులని తింటారు. అది చూసిన మాకు చాలా భయంవేసి అక్కడినుండి పారిపోదాం అనుకొని పారిపోతున్న సమయంలో నేను మండే మంటల్లోపడి నా సగం ముఖం ఇలా కాలిపోయింది.



నాకు తగిలిన గాయాలు మంటకంటే ఆ రాక్షసులపైనున్న భయం నన్ను ఎవరితో మాట్లాడనివ్వకుండా చేసింది. ఆ రాక్షసులు మా స్నేహితులందరిని చంపేసి తిన్నారు. నేను వాళ్ళనుండి అతికష్టంమీద తప్పించుకున్నాను. అంటూ చెప్పగా రాధమ్మ చోటు మాటలు వింటూ చాలా భయపడుతుంది. చోటు చెప్పినట్టుగానే జనని రాఘవలకి ఆ ప్రాంతాన్ని చూయిస్తాడు.





## 5వ భాగం

అడవిలో ఉన్న మృగాలని ఎలాగైనా పట్టుకోవాలనే ఉద్దేశంతో జనని, రాఘవ ఒక స్పెషల్‌టీంని ఏర్పాటుచేసుకొని ఒక ప్లాన్ వేస్తారు. అదేమంటే, రాఘవ కోలిగ్ అయిన రమేష్ కూతురిని హైవే రోడ్డుపైన ఉంచి వాళ్ళు ఎవరికి కనబడని చోటులోఉండి జరిగేదంతా గమనిస్తుండగా, ఇద్దరు భయంకరమైన వేషధారణలతో వచ్చి ఆ పాపని ఎత్తుకెళ్ళడం చూసిన రాఘవ అందరికి సైగలు చేసి, వాళ్ళని వెంబడిస్తూ వాళ్ళ ప్రాంతానికి చేరుకుంటారు. అలా చేరుకున్న వాళ్ళు ఒక్కసారిగా గన్స్ సహాయంతో చుట్టుముట్టి ‘మర్యాదగా లొంగిపోండి’ అంటూ బెదిరిస్తారు. అక్కడున్న కొంతమంది పోలీసులమీద దాడిచెయ్యగా పోలీసువారు వాళ్ళని గన్నులతో కాల్చి చంపేస్తారు. మరికొద్దిసేపటికి ఆ రాక్షసుల్లో ఒక నలుగురే మిగిలిఉండడంతో వాళ్ళని దృఢమైన తాళ్ళతో కట్టేసి కూర్చోపెడ్తారు. ఎందుకు ఇంత కౄరంగా మనుషులను తింటున్నారు, మీకు జాలి అనేదే లేదా అంటూ జనని అడుగగా, ఒంటినిండా దెబ్బలతో కిందపడి ఉన్న ఒకతను జనని కడుపులో పెరుగుతున్న పిండాన్ని గమనించి తినాలనే కోరికతో, జనని కడుపునే చూస్తూ ఆమెవైపు వస్తుంటాడు. అది గమనించిన శాలిని అనే లేడీ ఆఫీసర్ గన్నుతో కాల్చింది. జనని అడిగిందానికి వాళ్ళు చాలా బాధాకరమైన

సమాధానమిస్తారు. అదేమంటే కొమురయ్య, నర్సవ్వ అనే ఇద్దరు పేద దంపతులు. వారికిద్దరు పిల్లలు, పదేళ్ళ వయసుగల రుద్ర, ఐదేళ్ళ వయసుగల వీర. వీర్ణపల్లి దగ్గరున్న ఒక చిన్న పల్లెటూరిలో ఉండేవారు. వారి చేతి కష్ట ంతోనే పూటగడిచేది. ఒకరోజు అప్పు ఇచ్చినవాళ్ళు వడ్డి కట్టలేదని కొమురయ్య ఇంటికొచ్చి చాలా హింసించడంతో కొమురయ్య ఉరి వేసుకొని చనిపోతాడు. ఒక్కసారిగా కుటుంబం రోడ్డునపడింది. నర్సవ్వకి చేతనైనంత కష్టం చేస్తూ వారికి రోజుకి ఒకపూట అన్నంపెట్టేది. తినడానికి తిండిలేక కడుపు మాడ్చుకొని పడుకునేవారు. ఒకరోజు నర్సవ్వకి జ్వరంవచ్చి పనికి వెళ్ళకపోయేసరికి, పిల్లలిద్దరికి చాలా ఆకలవడంతో పెద్దకొడుకు రుద్ర బయటనుండి అన్నం తీసుకొచ్చి ఇంట్లోఉన్న నర్సవ్వకి మరియు రుద్ర తమ్ముడైన వీరకి తినిపిస్తాడు. మరుసటిరోజు అన్నానికి ఎవరి ఇంటిముందుకి వెళ్ళినా అన్నం పెట్టకపోవడంతో రెండురోజులు ఆకలితో అలమటించిపోయారు. వీళ్ళని ఊరివాళ్ళు మనుషుల్లా కూడా చూడకుండా, అన్నంలేదు, ఏమిలేదు అంటూ తోసేస్తారు. ఒకరోజు నర్సవ్వ ఇంటిముందు కట్టెలు కొట్టగా ఎడమకాలి బొటనవేలుతెగి కిందపడుతుంది. వెంటనే నర్సవ్వ ఇంట్లోకెళ్ళి చీరకొంగు చింపి కాలికి కట్టు కట్టుకొని అక్కడ కూర్చుంటుంది. బయట నర్సవ్వ బొటనవేలు తెగటం దగ్గరనుండి చూసిన రుద్ర దాన్నే చూస్తూ





కిందికి వంగి అక్కడపడ్డ రక్తపు చుక్కలను నాలుకతో నాకుతాడు. ఆకలి తీరుతున్నట్టుగా అనిపించి, నర్సవ్వ బొటనవేలుని కూడా తినేస్తాడు.

ఇంటెదురుగా ఒకతల్లి తన కొడుకుకి గోరుముద్దలు పెట్టడం చూసిన రుద్రకి తన తల్లిపైన చాలా కోపమేసి ఇంట్లోకివెళ్ళి తనతల్లి తలనరికి రక్తాన్ని తాగుతూ గద్దలు పీక్కతిన్నట్టు నర్సవ్వ శరీరాన్ని తినటం చూసిన రుద్ర తమ్ముడు వీర కూడా వాళ్ళమ్మని పీక్కుతింటాడు. తరువాత రోజునుండి ఆడుకుందాం అని చెప్పి చిన్నపిల్లలని వాళ్ళింట్లోకి తీసుకెళ్ళి చంపి తినేస్తారు. అలా ఒకరోజు వాళ్ళ ఊరి అతని కూతుర్ని వెతుకుతూ రుద్ర, వీర ఉన్న ఇంట్లోకి వెళ్ళగా, అతని కూతురి శరీరాన్ని వాళ్ళు పీక్కుతినడం చూసి, అక్కడున్న ఊరివాళ్ళను తీసుకొచ్చి వాళ్ళు చేసేదంతా చూపించడంతో ఊరిజనమంతా వాళ్ళను ఊరినుంచి తరిమేస్తారు. ఊరినుండి దూరంగా అడవిలోకి వచ్చిన వీళ్ళు అడవిలో దొరికిన వాళ్ళందరిని చంపుకొని తింటూనే ఉన్నారు. అలా ఆ రాక్షసుల గురించి తెలుసుకున్నారు.

అంతలో మీడియా వాళ్ళంతా వచ్చి ప్రపంచం అంతా తెలిసేలా వీడియోలు, ఫోటోలు లైవ్‌లో న్యూస్ మొదలుపెట్టేస్తారు. మరోపక్క మీడియాని కంట్రోల్ చేసేపనిలో ఉంటారు పోలీసులు.







అంతలో రాఘవ రుద్రుడికి మరో ప్రశ్న అడుగుతాడు. అదేమంటే 'మీ ఇద్దరితో పాటు ఉన్న వీళ్ళంతా ఎవరు?' అందుకు వాళ్ళు 'మా కొడుకులు, కన్నె పిల్లలని ఎత్తుకొచ్చి వాళ్ళతో బలవంతంగా పిల్లలని కన్నతరువాత ఆ ఆడవాళ్ళని చంపేశాము' అంటూ నవ్వుతారు.

ఇదంతా జరిగే సమయంలో జననికి ఒక గుడిసెలో ఎవరో ఉన్నట్టుగా అనిపించి వెళ్తుంది. ఆ గుడిసెలో ఒకమూలన ఒకావిడ తలకిందికి వేసుకొని కూర్చుంటుంది. ఎవరు అని అనగా తలపైకెత్తుతుంది. ఆవిడ మరెవరోకాదు, జననిని చిన్నప్పుడు చిత్రహింసలు పెట్టిన తన పిన్ని కనకమ్మ. ఆవిడని అక్కడచూసిన జనని అనుమానంతో 'నీకు, వీళ్ళకు సంబంధం ఏంటి అని అడగగా' చిన్నప్పుడు రుద్ర తరువాత కనకమ్మ పుట్టిందని, పోషించే స్తోమతలేక తనని దానమిచ్చారని, అప్పుడప్పుడు అన్నని, తమ్ముడిని చూడ్డానికి వచ్చేదాన్నని చెప్పింది.

మరి జనని వాళ్ళ నాన్నని, వాళ్ళ అక్కలను ఏమిచేశావు అని అడగగా కనకమ్మ 'నా సోదరుల ఆకలి తీర్చానని' చెబుతుంది. ఆ మాటతో జనని కంటతడి పెట్టుకొని రాఘవ వద్దకెళ్ళి జరిగిందంతా చెబుతుంది. ఇక చేసేదేమిలేక మిగిలిన వాళ్ళని కూడా చంపేస్తాడు రాఘవ. ఇన్ని ధైర్య సాహసాలు చేసిన ఈ

పోలీసు టీంకి ప్రభుత్వం అవార్డులు ఇచ్చి ప్రశంసిస్తుంది. ఆ తరువాత నుండి వాళ్ళు ఇంట్లో ఎలాంటి లోటు లేకుండా సంతోషంగా ఉంటారు. జనని, రాఘువలకి ఒక పాప పుడుతుంది. ఆ పాపకి రాఘువ తన చెల్లిపేరు పెట్టుకుంటాడు.

నేను సమాజానికి చెప్పేదేంటంటే గతంలో జరిగిన అవమానాలు, బాధాకరమైన విషయాలే భవిష్యత్తులో రాక్షసులుగా మారటానికి కారణాలు అవుతాయి. అందుకొరకు కులాన్ని బట్టి, ధనాన్ని బట్టి మనుషులతో ప్రవర్తించకూడదు. అందరిని మనుషుల్లా చూసి మనిషికి మనిషే సహాయం చేసుకోవాలి.

School of

Emerging Writers

www.schoolofemergingwriters.com

9 789348 512222